
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
✆ సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ సోమవారం 8 జూన్ 2026 సంపుటి : 01 సంచిక : 165 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!

## శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహార్దశ..

- యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం" కింద రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం
- దీంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహార్దశ పట్టనుంది.





రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి చిరునామాగా మారింది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దే క్రమంలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు కేంద్ర నిధుల సహకారంతో మరింత భారీ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది.

2

# సత్యనారాయణ గారూ సిద్ధాంతంలో కలుద్దాం



- సామాన్యుడికి సీఎం చంద్రబాబు ట్వీట్
- చంద్రబాబును కలవాలనుకున్న పెద్ద అభిమాని
- సత్యనారాయణ గారూ సిద్ధాంతంలో కలుద్దాం అని ట్వీట్ చేసిన సీఎం

**అమరావతి**

తనను కలవాలన్న ఓ వృద్ధుని కోరికకు స్పందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం కామధేనువులంక గ్రామానికి చెందిన సానబోయిన సత్యనారాయణకు సీఎం చంద్రబాబు అంటే ఎంతో అభిమానం ఒక్కసారైనా ఆయనను కలవాలని అనుకున్నారు. సిద్ధాంతంలో జరిగే మీ భూమి మీ హక్కు కార్యక్రమానికి ఈనెల జూన్ 9న వస్తోన్న సీఎం చంద్రబాబు సభకు వెళ్లేందుకు సత్యనారాయణ సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియోలో పోస్ట్ చేశాడు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా స్పందించి "సత్యనారాయణ గారు రేపు కలుద్దాం" అంటూ ట్వీట్ చేశారు. మీ మీద ఎంతో ప్రేమాభిమానాలతో మిమ్మల్ని ఏ విధంగానైనా చూడాలని ఇంత వయసులో సైతం ఆశగా ఎదురు చూస్తున్న ఈ నిఖార్సైన మీ వీరాభిమానికి, - మిగతా3లో



## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

- వంటగ్యాస్ ధరను పెంచడాన్ని సమర్థించుకున్న కేంద్రం
- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో చౌకగా లభిస్తుందన్న కేంద్రం
- పశ్చిమాసియా సంక్షోభం వల్ల పెరిగిన ఖర్చుల దృష్ట్యా పెంచినట్లు వెల్లడి

# ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు

- పార్టీ విధివిధానాలకు భిన్నంగా జిల్లా నేతల వైఖరి
- జనసేన నేతల తీరుపై మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు
- ఉమ్మడి నెల్లూరు జిల్లా, నగర, మండల, గ్రామస్థాయి కమిటీలు రద్దు
- కొన్నాళ్ల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీలను రద్దు



**అమరావతి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీలు రద్దు చేసినట్లు పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ విధివిధానాలకు భిన్నంగా జిల్లా నేతల వైఖరి ఉందని పేర్కొన్నారు. జనసేన నేతల తీరుపై మద్దతు దారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి - మిగతా3లో



## 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

- ఎన్నికల తర్వాత తొలిసారి!
- 'ఇండియా జన్ బంధన్' పేరుతో ఢిల్లీలో సమావేశం
- సోమవారం జరిగే కీలక భేటీకి సిద్ధమవుతున్న ఇండి కూటమి
- హాజరు కానున్న 23 రాజకీయ పార్టీలు
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్



## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు

- ఢిల్లీ వేదికగా ఎనిమిదో భారత్-ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం
- భారత్‌కు వచ్చిన ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో- జైశంకర్‌తో భేటీ
- ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో

# యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

- ఇకపై యాప్ ద్వారా యూరియా, డీఏపీ పంపిణీ
- అన్నదాతలకు విడతల వారీగా ఎరువుల కేటాయింపు
- సోమవారం నుంచి 26 జిల్లాల్లో పంపిణీకి రంగం సిద్ధం
- కృష్ణా, కాకినాడ జిల్లాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక
- ఏపీఏఐఎంఎస్ యాప్ నుంచి ఈ రెండు జిల్లాలకు మినహాయింపు



**అమరావతి**

రైతులకు అవసరమైనంత ఎరువులు మాత్రమే అందించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయనుంది. వ్యవసాయ శాఖ రూపొందించిన అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ ఇన్‌పుట్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏపీఏఐఎంఎస్) యాప్ ద్వారా రేపు(సోమవారం) నుంచి రాష్ట్రవ్యాప్తంగా యూరియా, డీఏపీ విక్రయాలు యాప్ ద్వారా ప్రారంభం కానున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వ పైలట్ ప్రాజెక్టు అమల్లో ఉన్న కృష్ణా, కాకినాడ జిల్లాలకు ఈ విధానం వర్తించదు. వ్యవసాయ శాఖ రూపొందించిన అగ్రికల్చర్ ప్రొడ్యూస్ అండ్ ఇన్‌పుట్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్‌లో భూమి - మిగతా3లో



## ఎల్పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

- ఇప్పుడెందుకు రోడ్లపైకి రారు?'
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్పీజీ ధరల పెంపుపై రచ్చ చేసిన బీజేపీ నేతలు
- మరి ఇప్పుడు సిలిండర్లతో రోడ్లపైకి ఎందుకు రావడం లేదని నిలదీసిన కాంగ్రెస్

# "వరదలు రాకముందే అప్రమత్తం కావాలి

## -- పోలవరం ముంపు మండలాలకు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టండి: కలెక్టర్‌కు టీడీపీ వినతి"

**కూనవరం, జూన్ 6: ప్రజా జ్యోతి** వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాల్లో నివసిస్తున్న వేలాది నిర్వాసిత కుటుంబాల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు అధికారిక వినతిపత్రం సమర్పించారు. గత వరదల చేదు అనుభవాలను గుర్తుచేస్తూ, ఈసారి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందుగానే పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలని, ముంపు గ్రామాల్లో 3 నుంచి 4 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను నిల్వ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కూనవరం మండలంలోని కోతులగుట్ట--ఏడుగురాళ్లపల్లి రోడ్డు, చిన్నార్కూరు--బోదునూరు రోడ్డు, చిన్నార్కూరు--బొజ్జరాయిగూడెం కరెంట్ లైన్ మార్గాలు వరద సమయంలో కీలకమైనవని పేర్కొంటూ వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది, పాముకాటు మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, మోటార్ లాంచీలు సిద్ధంగా ఉంచి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పశువుల రక్షణ కోసం పశుగ్రాసం నిల్వలు, పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు గత వరద బాధితులకు పెండింగ్ పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, ఈ ఏడాది ముంపు ముప్పు ఉన్న కుటుంబాలకు ముందస్తు ఆర్థిక సహాయం అందించేలా నిధులు సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రంపై టీడీపీ కూనవరం మండల అధ్యక్షుడు యాడవల్లి భాస్కర్ రావు,



ఉపాధ్యక్షురాలు చెలికాని ఉమా, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, గ్రామశాఖ అధ్యక్షుడు బట్టు భాస్కర్ రావు తదితరులు సంతకాలు చేశారు.

# సులువాయి గ్రామంలో "గో టు విలేజ్" కార్యక్రమం



**హోళగుంద, జూన్ 07,ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల పరిధిలో సులువాయి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కెంచప్ప మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు దేవప్ప మాదిగ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య కార్యక్రమం "గో టు విలేజ్" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా కమిటీ సభ్యులు పకీరప్ప, పంచగుండిగ వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మాదిగ విద్యార్థులు ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకుని డాక్టర్, ఇంజినీరింగ్ వంటి వృత్తి విద్యా రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. "చెప్పులు కుట్టిన చేతులే చరిత్రను సృష్టించాలి" అనే సంకల్పంతో విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు అని,విద్యార్థులు చదువును నాశనం చేసే మొబైల్ ఫోన్ వ్యసనానికి దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని సూచించారు.చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టి మాదిగ కుటుంబాలన్నీ ఐక్యత అనే ఆయుధంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తీసుకునే సామాజిక ఉద్యమ నిర్ణయాలకు గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు ఏకమై మద్దతుగా నిలవాలని వారు కోరారు. అట్టడుగు వర్గాల గుర్తింపు, గౌరవం కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం చరిత్రాత్మకమైందని, దళితులు, దళిత క్రైస్తవుల హక్కుల సాధనలో మందకృష్ణ మాదిగ సేవలు అమోఘమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో చదువే సామాజిక పురోగతికి మార్గమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు నాగరకన్వీ వెంకటేష్, తిక్కన్న, పెద్ద కెంచప్ప, కాంత, గిరప్ప,గజ్జహళ్లి గ్రామ అధ్యక్షుడు రంగప్ప, గ్రామ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఉలగప్ప, చిన్న ఈరన్న, నాగప్ప, రామప్ప,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వివిధ విభాగాల నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గ్రామ జాతరలో పాల్గొన్న కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె (సంజామల) ప్రజాజ్యోతి :జూన్=07** బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గ్రామ జాతర ఆహ్వానం సందర్భంగా ఆకుమల్ల వైఎస్సార్సీపీ నాయకుల ఆహ్వానం మేరకు చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతులు,పెద్దమ్మ తల్లి వారి బోనాలు సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, గౌరుగారి నాగేశ్వర్ రెడ్డి, పోచా వెంకటరామిరెడ్డి,దారెడ్డి సుధాకర్ రెడ్డి,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,ఖాసీం,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు.పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌతాళం టీడీపీ సీనియర్ నాయకుడు కాశీ విశ్వనాథ్



**కౌతాళం,జూన్ 07 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉరుకుంద ఈరన్న దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప సోదరుడు కాశీ విశ్వనాథ్ హాజరై బేకరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కౌతాళం మండల కేంద్రంలో నాణ్యమైన బేకరీ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. లినిర్వాహకులు పరిశుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

# దేవరగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు



**హోళగుంద, జూన్ 07, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని దేవరగట్టులో వెలసిన ప్రసిద్ధ మాలమల్లేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుండే కాక కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామిల ఆధ్వర్యంలో స్వామివారికి ఘనంగా అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన నిర్వహించారు. శ్రీ మాలమ్మ అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.

# యోగా జీవితంలో భాగస్వామ్యం కావాలి...





**యోగాసనాలు చేస్తున్న అధికారులు.......**

**చాగలమర్రి , జూన్ (ప్రజజ్యోతి న్యూస్);** నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యం పరిరక్షణకు యోగ అత్యంత అవసరమని..ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామ్యం కావాలని తహసీల్దారు పణీంద్రుడు,ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ లు అన్నారు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల స్థాయి యోగాంధ్ర 2026 మండల స్థాయి శిక్షణా తరగతులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతతను కూడా కలిగించే యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ కొద్ది సేపు యోగాసనాలు, ప్రాణాయామం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి నూతన శక్తి లభిస్తుందని అన్నారు. ప్రధానంగా ఉద్యోగస్తులు, విద్యార్థులు, గృహిణులు యోగను అలవాటు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశముందని తెలిపారు. అనంతరం శిక్షకులు ఐసిడీఎస్ సూపర్‌రైజర్ సుశీల యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటరీ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు యాదవ్,ఎంసీఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివా లయాల సిబ్బంది పాల్గొన్నారు.

# "వరదలు రాకముందే అప్రమత్తం కావాలి

**-- పోలవరం ముంపు మండలాలకు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టండి: కలెక్టర్‌కు టీడీపీ వినతి"**




**కూనవరం, జూన్ 6: ప్రజా జ్యోతి** వర్షాకాలం ప్రారంబమవుతున్న నేపథ్యంలో పోల వరం ప్రాజెక్టు ముంపు మండ లాల్లో నివసిస్తున్న వేలా ది నిర్వాసిత కుటుం బాల భద్రత కోసం జిల్లా యంత్రాం గం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ కూనవరం మండల తెలుగు దేశం పార్టీ నాయ కులు జిల్లా కలెక్టర్‌కు అధికారిక వినతిపత్రం సమర్పించారు. గత వరదల చేదు అనుభవాలను గుర్తుచేస్తూ, ఈసారి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ముందుగానే పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలని, ముంపు గ్రామాల్లో 3 నుంచి 4 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను నిల్వ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కూనవరం మండలంలోని కోతులగుట్ట--ఏడుగురాళ్లపల్లి రోడ్డు, చిన్నార్కూరు--బోదునూరు రోడ్డు, చిన్నార్కూరు--బొజ్జరాయిగూడెం కరెంట్ లైన్ మార్గాలు వరద సమయంలో కీలకమైనవని పేర్కొంటూ వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది, పాముకాటు మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, మోటార్ లాంచీలు సిద్ధంగా ఉంచి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పశువుల రక్షణ కోసం పశుగ్రాసం నిల్వలు, పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు గత వరద బాధితులకు పెండింగ్ పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, ఈ ఏడాది ముంపు ముప్పు ఉన్న కుటుంబాలకు ముందస్తు ఆర్థిక సహాయం అందించేలా నిధులు సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రంపై టీడీపీ కూనవరం మండల అధ్యక్షుడు యాడవల్లి భాస్కర్ రావు, ఉపాధ్యక్షురాలు చెలికాని ఉమా, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, గ్రామశాఖ అధ్యక్షుడు బట్టు భాస్కర్ రావు తదితరులు సంతకాలు చేశారు.

# నంద్యాలలో 'ఫిట్ ఇండియా' సైకిల్ ర్యాలీ... ఫిట్‌నెస్‌పై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



**నంద్యాల:జూన్=07 ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫిట్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలో సరికొత్త ఉత్సాహంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్ యుగంధర్ బాబు గారి నేతృత్వంలో ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం అత్యంత విజయవంతంగా సాగింది. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం (డిపిఓ) నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ బొమ్మలసత్రం జంక్షన్ మీదుగా క్రాంతినగర్, రైతు నగర్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. అడిషనల్ ఎస్పీ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా సైక్లింగ్ చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు. మారుతున్న జీవనశైలిలో శారీరక శ్రమ లోపించడం వల్ల వస్తున్న ఆరోగ్య సమస్యలపై యువతకు, ప్రజలకు ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌ను ఒక భాగం చేసుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, సైక్లింగ్ వైపు మొగ్గు చూపాలని పోలీసులు పిలుపునిచ్చారు. నగర వీధుల్లో సాగిన ఈ సైకిల్ ర్యాలీకి ప్రజల నుండి, ముఖ్యంగా క్రాంతి నగర్, రైతు నగర్ వాసుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# హోళగుందలో వరుణుడి జోరు

**రైతన్నల ముఖాల్లో చిరునవ్వులు...!**



**హోళగుంద, జూన్ 07, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో శనివారం రాత్రి భారీ వర్షం దంచికొట్టింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తరుణంలో,ఈ వర్షం స్థానిక రైతుల్లో సరికొత్త ఆశలను, ఉత్సాహాన్ని నింపింది.

**విత్తనాలు నాటడానికి అనుకూలం**

సమయానికి వర్షాలు పడటం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో కురిసిన వర్షాలు విత్తనాలు నాటడానికి ఎంతో అనువుగా ఉంటాయని, సాగు పనులకు ఇది శుభసూచకమని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సరిగ్గా సీజన్ మొదలయ్యే సమయానికి వరుణుడు కరుణించడం చాలా ఆనందంగా ఉందనీ రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎండల తీవ్రతతో ఎడారిలా మారిన నేలలు ఈ వర్షంతో చల్లబడటమే కాకుండా, వ్యవసాయ పనులు ఊపందుకోవడానికి కారణమవడంతో మండలంలో సరికొత్త పండుగ వాతావరణం సంతరించుకుంది.

# బాపట్లలో యోగాంధ్రకు శ్రీకారం

**21 వరకు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు**



**బాపట్ల జూన్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో జిల్లాలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాలకు ఆదివారం బాపట్లలో శ్రీకారం చుట్టారు. ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ పాల్గొని యోగా ప్రాధాన్యాన్ని వివరించారు. జూన్ 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిళ్లు పెరుగుతున్న తరుణంలో యోగా ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని డీఆర్వో పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా యువత యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్డీఓ పి. గ్లోరియ, నోడల్ అధికారి చంద్రశేఖర్, డీపీఓ ఎల్. ప్రభాకర్ రావు పాల్గొన్నారు. అనంతరం యోగా శిక్షకులు ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించగా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సూపర్ - 8 విజేత ఆళ్ళగడ్డ అనూఖ్ జట్టు........

**విజేతకు బహుమతులు అందజేస్తున్న తండ్రి , కొడుకు......**



**చాగలమర్రి , జూన్ 07(ప్రజాజ్యోతి న్యూస్) ;** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అనీల్ కుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఆళ్ళగడ్డ అనూఖ్ జట్టు నిలిచింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన చాగలమర్రి కింగ్ స్టార్ జట్టు 8 ఓవర్లలో 87 పరుగులకు అందరవుటయ్యారు. తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆళ్ళగడ్డ అనూక్ జట్టు 7 ఓవర్ల లో నాలుగు వికెట్లు నష్టపోయి లక్ష్యాన్ని చేధించింది. విజేతలైన ఆళ్ళగడ్డ జట్టుకు కప్పును రూ 20 వేల నగదు,,రన్నర్స్‌గా నిలిచిన చాగలమర్రి కింగ్‌స్టార్ జట్టుకు కప్పును,రూ 10 వేల నగదు బహుమతులను దివంగత క్రీడాకారుడు అనీల్ కుమార్ జ్ఞాపకార్థం వారి తండ్రీ గారైన సుబ్బన్న,సోదరుడు హరి,కుటుంబసభ్యులు అందజేసారు.అందజేసారు. అలాగే ఫైనల్ మ్యాచ్‌లో ప్రతిభ కనబరచిన సాధిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రోత్సాహక బహుమతిని అందజేసారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మాబులాల్,నిర్వహకులు రియాజ్, షరీఫ్, బాబ్జీ, సుబ్బరాయుడు,బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు బహుళ అష్టమి సందర్భంగా విశేష పూజలు



**ఆళ్లగడ్డ (చిన్నకందుకూరు) ప్రజాజ్యోతి :జూన్=07** సోమ వారము 8వ తేదీ (రేపు) బహుళ అష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి, కాళికామాత అమ్మవారికి ఉదయం భక్తుల చేత అభిషే కాలు, విశేష పూలలం కరణ జరుగును భక్తులకు తీర్థప్ర సాదాలు మధ్యా హ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కలదు శ్రీరామ దండు భజన సం ఘం (పుల్లయ్య) వారిచే భజన జరుగును అందరికీ ఇదే మా యొక్క ఆహ్వానము, చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# నూతన గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన దాట్ల సుబ్బరాజు



**కౌతాళం జూన్ 7 ప్రజా జ్యోతి** కౌతాళంలో న్యూ గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ యువ నాయకులు దాట్ల సుబ్బరాజు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇలాంటి వ్యాపారాలు ఎంతో దోహదం చేస్తాయి అని యజమానులను అభినందిస్తూ కేకులు స్వీట్లు హాట్స్ వంటివన్నీ ఒకే చోట లభించడం స్థానికులకు ఎంతో అనుకూలంగా ఉంటుంది లాభాలతోపాటు కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడం ముఖ్యం ఈ సంస్థ నిర్వాహకులు ఆ దిశగా అడుగులు వేస్తూ విజయం కావాలని కోరుకుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గణపతి రాజు,డాక్టర్ అప్పులు, దాట్ల ఫాలోవర్స్ పాల్గొన్నారు వచ్చిన అతిథులందరికీ బేకరీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ నాణ్యమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# డోన్,శ్రీ రాధాకృష్ణ గుడి నిర్మాణంపనులు ప్రారంభం,

**డోన్ (ప్రజా జ్యోతి) జూన్ 7** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని గవర్నమెంట్ ఐటిఐ ముందర శ్రీ రాధాకృష్ణునిగుడి నిర్మాణము కొరకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు యాదవ సోదరులు, శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ సమక్షమున పూజా కార్యక్రమం జరిగినది, యాదవ సోదరులు, భక్తులు, ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న రోజు ఈఆదివారం అందరికీ ఆనంద యోగ్యమైన రోజుగా చెప్పుకోబడినది, అందరి సహకారంతో తొందరలోనే శ్రీకృష్ణ గుడి నిర్మాణం కావాలని, గుడి నిర్మించుటకు పెద్దలు సహాయ సహకారాలు, అందరి ఆశీస్సులు, భగవంతుని దీవెనలు ఉండాలని కోరుచున్నాము, త్వరలోనే కొత్త గుడి నిర్మించుకొని వచ్చే శ్రీకృష్ణ అష్టమి పండుగ కొత్త శ్రీ రాధాకృష్ణ ఆలయంలో గుడిలో జరుపుకోవాలని కోరుకుంటూ జై శ్రీ కృష్ణ ,జై జై శ్రీ కృష్ణ, డోన్ శ్రీకృష్ణ కమిటీ, శ్రీకృష్ణ భక్త బృందం.

# నూతన సిసీ రోడ్ల ప్రారంభోత్సవం చేసిన బీసీ జనార్దన్ రెడ్డి




**బనగానపల్లె :జూన్=07 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం రోడ్లు,భవనాలు శాఖ, మౌలిక సదుపాయాల మరియు పెట్టుబడుల శాఖ రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్ రెడ్డి గారికి కొండము నాయన పల్లె గ్రామం,మున్నెప్ప నాయక్ తండా,పిక్కర్ల పల్లె తాండాలలో ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, రాయలసీమ ఉద్యమ యువ నాయకులు. సోంత నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన బీసీ జనర్దన్ రెడ్డి
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# వదూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి




**బనగానపల్లె :జూన్=07 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం లాల్ మస్జీద్ ప్రాంతానికి చెందిన శ్రీ షేక్ జాఫర్ అలి గారి ఆహ్వానం మేరకు వారి కూతురు నిఖా వేడుకకు హాజరై దుల్హా, దుల్హన్ లను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి ఈకార్యక్రమంలో బీసీ అబిమానులు టీడీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గోటు విలేజెస్ ప్రోగ్రాం



**కోవెలకుంట్ల:జూన్ =07 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలం ఆమదాల గ్రామంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు నిలువుగండ్ల నవీన్ ఎంఎస్పీ అధ్యక్షులు దండు రామసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అమదాల గ్రామంలో మాదిగ కుటుంబాలకు ఇంటింటికి వెళ్లి విద్య ఉద్యోగ ఉపాధి సమాజంలో చైతన్యం గురించి వివరించడం జరిగింది. ఏబిసి వర్గీకరణ జరిగి 59 ఉపకులాలకు ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయి. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు పోరాడిన 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం. మరికొందరు ప్రాణాలు అర్పించిన త్యాగ ఫలితం. ప్రతి ఒక్క విద్యార్థి రిజర్వేషన్ ఫలాలు అనుభవించి విద్యలో ఉద్యోగాలలో ఉపాధి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఉపాధ్యక్షులు మల్లెపూల ఆదిశేషులు టౌన్ అధ్యక్షులు అరదేశి రమేష్ ముఖ్యఅతిథిగా జిల్లా అధికార ప్రతినిధి బోడెమ్మనూరు రాజు ఆమదాల గ్రామ అధ్యక్షులు కమిటీ సభ్యులు పిల్లలు విద్యార్థులు పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గ్రామ జాతరలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**బనగానపల్లె (సంజామల ) ప్రజాజ్యోతి :జూన్=07** నంద్యాల జిల్లా బనగాన పల్లె నియోజకవర్గం సం జామల మండలం ఆకు మల్ల గ్రామానికి చెందిన శ్రీ గౌరుగారి నాగేశ్వ రరెడ్డి గారి ఆహ్వానం మేరకు ఆకుమల్ల గ్రామం లో జరుగుతున్న శ్రీ పెద్ద మ్మ తల్లి గ్రామ జాతరలో పాల్గొని వారి ఆతిథ్యం స్వీకరించిన వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌లి మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులులి. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అనం తరం గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారితో కాసేపు ముచ్చటించడం జరిగింది.

# తొలగించిన ప్రభుత్వ ఆస్పటల్ శానిటేషన్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి**



**నంద్యాల:జూన్=07 ప్రజాజ్యోతి** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరముల నుండి విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మీకు 50 సంవత్సరములు నిండినవి మీరు పని చేయలేరని నిర్ధాక్షణంగా నోటీసులు ఇవ్వకుండా కొత్తగా వచ్చిన పద్మావతి మెడికల్ ఏజెన్సీ వారు తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రభుత్వ ఆస్పటల్ ఆవరణలో నిరసనలో కూర్చున్న తొలగించిన శానిటేషన్ కార్మికులు తొలిసమ్మ. రమణమ్మ. సులోచన. రాజమ్మ. వెంకటేశ్వరమ్మ. నాగేంద్రమ్మ. హరిప్రియ. వెంకట లచ్చుమ్మ. సరస్వతి. లక్ష్మీదేవి. లక్ష్మీ నరసమ్మ సునీత. వారి దగ్గరకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పోయి వారు చేసే న్యాయమైన డిమాండ్లకు మద్దతు ప్రకటించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో గత 20 సంవత్సరముల నుండి పారిశుద్ధ్య పనులు చేసుకుంటూ హాస్పటల్ ను శుభ్రపరుస్తూ కరోనా టైం లో వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా విధులు నిర్వహించిన వారిని నిర్దాక్షిణ్యంగా 50 సంవత్సరములు నిండినవని కొత్తగా వచ్చిన పద్మావతి మెడికల్ ఏజెన్సీ వారు తొలగించడం దుర్మార్గం ప్రభుత్వ ఉద్యోగులకు 62 సంవత్సరాల కు రిటర్మెంట్ ఉంటుంది కానీ పారిశుద్ధ్య కార్మికుల ఏ జీవో ప్రకారము విధుల నుండి తొలగించారు కాంట్రాక్టు వారు బహిరంగ ప్రకటన ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం వారి అనుచరులకు మేలు చేకూరే విధంగా నడుచుకోవడం ఇది ప్రజాస్వామ్య వాదులు ఖండించాల్సిన విషయమని అన్నారు అదేవిధంగా తొలగించిన 13 మంది కార్మికులను విధులలోకి తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మురళీధర్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుశీలమ్మ డి శ్రీనివాసులు పాల్గొన్నారు

# ఉచిత మెగా క్యాంపుకు విశేష స్పందన





చెన్నూరు.. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సంస్థ చెన్నూరు వారి ఆధ్వర్యంలో కడపలోని ధ్రువ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ మెగా క్యాంపు నిర్వహించారు దాదాపుగా 150 మందికి పైగా పేషెంట్లు వచ్చారు వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ మౌనిక రెడ్డి డాక్టర్ సూర్య డాక్టర్ వసంత రెడ్డి లు పేషంట్లకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం మానవతా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి ఉచితమేగా క్యాంపులో నిర్వహించడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరమైన అవుతాయని గృహ హాస్పిటల్ వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పచ్చదనం సందేశంతో పదవీ బాధ్యతలు చేపట్టిన హాసిని

**బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని బాధ్యతల స్వీకారం, ప్రజల్లో కొత్త ఆశలు**



**బాపట్ల జూన్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. హాసిని తొలి రోజే ఇచ్చిన సందేశం పట్టణ ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తోంది. అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ఒక పచ్చని మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన అంకితభావాన్ని చాటారు.ఒక మొక్కను నాటడం కేవలం కార్యక్రమంగా కనిపించినా, దాని వెనుక ఉన్న భావన ఎంతో గొప్పది. ఒక మొక్క ఎదిగి పట్టణానికి స్వచ్ఛమైన గాలిని, చల్లని నీడను, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించినట్లే, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను చూపే పరిపాలన కూడా సమాజానికి అవసరం. కమిషనర్ హాసిని నాటిన ఆ మొక్కలో ప్రజలు ఒక మంచి పాలనకు సంకేతాన్ని చూస్తున్నారు. బాపట్ల పట్టణం గత కొంతకాలంగా పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, మురికి కాలువల సమస్యల పరిష్కారంలో మంచి పురోగతి సాధించింది. ఇందుకు గత కమిషనర్ ఉదయం వేళల్లోనే వీధుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం, సిబ్బందితో సమన్వయం చేసుకోవడం, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వంటి చర్యలు కారణమయ్యాయి. అందుకే ఆయనకు ప్రజల్లో మంచి పేరు వచ్చింది.ఇప్పుడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, మరింత వినూత్న ఆలోచనలతో బాపట్లను పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దాలని ప్రజలు కొత్త కమిషనర్ నుంచి ఆశిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తారని విశ్వసిస్తున్నారు.బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే మొక్క నాటిన కమిషనర్ హాసిని చర్య ఒక సందేశాన్ని ఇస్తోంది. పచ్చదనం అంటే ప్రకృతి పట్ల ప్రేమ మాత్రమే కాదు.. ప్రజల పట్ల బాధ్యత కూడా అని చెప్పకనే చెప్పింది.బాపట్ల ప్రజల ఆకాంక్ష ఒక్కటే...మొక్కలా పెరిగే అభివృద్ధి, నీడలా నిలిచే పరిపాలన, స్వచ్ఛమైన గాలిలా ప్రజలకు చేరువయ్యే సేవలు.కొత్త కమిషనర్ హాసిని నాయకత్వంలో బాపట్ల మరింత సుందరంగా, పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా మారాలని పట్టణవాసులు

# గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవంలో

**పాల్గొన్న సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు**

**కౌతాళం,జూన్ 07 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి వెంకటపతి రాజు, టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజునందు గారు బేకరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటపతి రాజు గారు మాట్లాడుతూ, కౌతాళం మండల కేంద్రంలో నాణ్యమైన బేకరీ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. నిర్వాహకులు పరిశుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.



ఈ కార్య క్రమంలో మైనార్టీ నాయకులు సుల్తాన్,సుభాన్, రహిమాన్, తెలుగు యువత గొట్టయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్న బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె (సంజామల) ప్రజాజ్యోతి :జూన్=07** సంజామల మండలం ఆకుమల్ల గ్రామం నందు వైభవంగా జరుగుతున్న శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతులు మరియు శ్రీ పెద్దమ్మ తల్లి వారి జాతర (దేవర) మహోత్సవ కార్యక్రమాల సందర్భంగా, గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి.

# గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కౌతాళం వైఎస్ఆర్సిపి మండల నాయకులు



**కౌతాళం, జూన్ 07 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి బుజ్జీ స్వామి,మాజీ సర్పంచ్ పాల్ దినకర్,అవతారం, సమ్మద్,శేక్ హుసేన్, ముకన్న హాజరై బేకరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌతాళం మండల కేంద్రంలో నాణ్యమైన బేకరీ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.నిర్వాహకులు పరిశుభ్రత, నాణ్యత పాటిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

# ఎస్బీఐ వద్ద నిలిచిన వర్షపు నీరు

**రోడ్డుపై మోకాళ్ళ లోతు నీటితో ప్రజల ఇక్కట్లు**




**హోళగుంద, జూన్ 07, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ప్రాంతం పూర్తిగా జలమయమైంది. ప్రధాన రహదారిపై,బ్యాంకు ప్రాంగణం ముందు మోకాళ్ళ లోతు వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక బి సి కాలనీ,తేరు బజారుకు ప్రధాన రహదారి కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే వృద్ధులు, మహిళలు ఆ నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రతిసారీ వర్షం పడినప్పుడు ఇక్కడ ఇదే పరిస్థితి ఉంటోందనీ, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లే నీరు రోడ్డుపై నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, తక్షణమే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు,వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

# నారాయణ కాలేజ్ ప్రారంభోత్సవ పూజా

**కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ**



గుంతకల్లు జూన్ 7 (ప్రజా జ్యోతి): తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్ ఆత్మీయ ఆహ్వానం మేరకు వారి భారీ భవన సముదాయంలో ప్రారంభించబోతున్న నారాయణ కాలేజ్ పూజా కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పాల్గొన్నారు. అనంతరం బండారు ఆనంద్ మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో విద్యార్థులకు మంచి విద్యను అందించి పేరు ప్రఖ్యాత లతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం చిరంజీవి అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కథల వీధి అంజి, సుంకర నాగరాజు, గాజుల రాఘవేంద్ర, మంజునాథ్, పర్ష, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా ఈ నెల 9న వామపక్షాలు గుంతకల్లు హనుమాన్ సర్కిల్‌లో ధర్నా



**గుంతకల్లు జూన్ 7 (ప్రజా జ్యోతి):** పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నెలల్లోనే నాలుగు సార్లు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బజంత్రీ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మహేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్, సీపీఐ ఎంఎల్ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలపై పెనుభారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకులు, రవాణా చార్జీలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. రైతు లు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలు బతకలే ని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీ లకు లాభం చేకూర్చేందుకే పదే పదే ధరలు పెంచుతోంద ని విమర్శించారు. వెంటనే పెంచిన ధరలను ఉపసంహ రించుకోవాలని, ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఈ నెల 9వ తేదీ, మంగళవారం ఉదయం 10 గంటలకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గుంతకల్లు హనుమాన్ సర్కిల్ లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కావున ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళ లు, విద్యార్థులు, యువకులు, ఆటో, లారీ, ట్యాక్సీ డ్రైవర్లు, ప్రజా సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రధాన డిమాండ్లు నాలుగు సార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల ను వెంటనే వెనక్కి తీసుకోవా లి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్సైజ్ సుంకం, వ్యాట్‌లను 50% తగ్గించాలి, పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధి లోకి తీసుకురావాలి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించాలి, ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, ఏ ఐ టియు సి పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రాందాసు, సహాయ కార్యదర్శి నారాయణ, మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# పేదల ఆరోగ్య అవసరాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత**
**- ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం**
**- ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తూ వారి ఆరోగ్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కింతలి గ్రామానికి చెందిన దుంపల ప్రవల్లిక కుటుంబానికి రూ. 26,762 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద ,మధ్య తరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా అందజేసి వారి ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజ కవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన సహా య సహకారాలు అం దిస్తా మని స్పష్టం చేశారు. కూట మి ప్రభు త్వం అధికా రంలోకి వచ్చా క అనా రోగ్యంతో బాధపడు తూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడి రామ్ ప్రసాద్ , ఎంపీటీసీ కూటికుప్పల హనుమంతు రావు ,మాజీ సర్పంచ్ ధవళ గణపతి రావు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ సమరశంఖం





**--గొల్లప్రోలులో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం.**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన బాట పట్టారు . వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వంగా గీత ఆదేశాల అనుసారం గొల్లప్రోలులో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం. నిర్వహించారు. గొల్లప్రోలు టౌన్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మైనం రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వైఎస్సార్ విగ్రహానికి నివాళులు – పోస్టర్ల ప్రదర్శన**

స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ "వెన్నుపోటుకు రెండేళ్లు" అనే శీర్షికతో రూపొందించిన నిరసన పోస్టర్లను, కరపత్రాలను చేతపట్టి ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

**హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం**

ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ చైర్మన్ గండ్రేటి రాము ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ ఏ ఒక్క హామీని కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయలేదని మండిపడ్డారు. గత ఎన్నికల్లో సాధ్యం కాని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. కూటమి పార్టీల ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను ప్రదర్శించారు. నిరుద్యోగ భృతి, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా పెన్షన్ లు మహిళలకు 1500 ఎక్కడ వంటి పథకాల అమలు ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. హామీలను విస్మరించడమే కాకుండా, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచేసి ప్రజలపై అదనపు భారం మోపారని ఆరోపించారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కూటమి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాటం**

కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను, వైఫల్యాలను ప్రజలంతా గమనిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని నిలదీస్తుందని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

ఈ నిరసన కార్యక్రమంలో గొల్లప్రోలు వైఎస్ఆర్సిపి నాయకులు , వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కు ఎరుబోతు రమణారావు శుభాభినందనలు

**– దుశ్శాలువా కప్పి ,పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ రమణారావు**



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :** తెలుగుదేశం పార్టీ యువనాయకుడు , రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ను ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ పార్టీ ప్రగతికి అంకిత భావంతో పనిచేస్తున్న సానా సతీష్ రాజ్యసభ సభ్యునిగా మరింత ఉన్నత స్థాయిలో ప్రజలకు సేవలకు సేవలందించాలని ఆకాంక్షించారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యతనిస్తూ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం లో సానా సతీష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రమణారావు తో పాటు పలువురు నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు జూన్ 7 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు బండారు ఆనంద్ నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బండారు ఆనంద్ ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, రాష్ట్ర కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివడు యాదవ్ పాల్గొని, బండారు ఆనంద్ వారి సోదరుడు బండారు నగేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ ఆంజనేయస్వామికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ప్రత్యేక పూజలు



**నంద్యాల:జూన్=07** ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియ ర్ నాయ కులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి శ్రీఆంజనేయస్వామికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు కొంత సమయం గుడికి కేటాయించాలని, చిన్నపిల్లలు, పెద్దలు యువకులు అందరూ శ్రీ హనుమాన్ చాలీశా పఠనం చేయాలని, వారం వారం అందరూ ఆంజనేయ స్వామి గుడికి వచ్చి భక్తిశ్రద్ధలతో అందరూ భక్తి మార్గంలో నడవాలని గ్రామ ప్రజలను కోరారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర నాగవంశ


**వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ రమణారావు**





**విజయవాడ ప్రజాజ్యోతి న్యూ స్:** మొకర అప్ప లనాయుడు రాజేశ్వరి దం పతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె మోక్ష తేజ, త్రిపు రాణ కూమార్తెలు జ్ఞాన పార్వతి, మౌనిక ల నూతన పుష్ప లం కరణ వేడు కలో నాగ వం శం కార్పొరేషన్ చై ర్మన్ ఎరుబో తు రమ ణా రావు పాల్గొన్నా రు.ఈ సంద ర్భంగా రమణారావు కు ఆయా దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులను ఆయన ఆశీర్వదించి , కుటుంబ సభ్యులతో ఆప్యాయం గా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.వి. ఎన్ ప్రకాష్,ఎరుబోతు సన్నీ, భారత్ రమణ, బోని రమణ, ఎర్నింటి సంతోష్, ఎర్నింటి గోవింద్, చెల్లూరి రమణ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం





**పెళ్లి సంబంధం చూసి వస్తుండగా విషాదం లారీ కిందపడి భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పెళ్లి సంబంధం నిశ్చయం చేసుకుని సంతోషంగా ఇంటికి తిరిగి వస్తున్న ఆ దంపతులను లారీ రూపంలో మృత్యువు కబళించింది. లారీ అతివేగంగా స్కూటర్‌ను ఢీకొట్టడంతో భార్యాభర్తలు ఇద్దరూ సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన ఆదివారం గొల్లప్రోలు మండలం దుర్గాడ జంక్షన్ సమీపంలో జరిగింది.

**ప్రమాదం జరిగిందిలా.**

పోలీసులు, బంధువుల కథనం ప్రకారం.. సామర్లకోట గ్రామానికి చెందిన జూరెడ్డి వెంకట సూర్యనారాయణ (45), ఆయన భార్య అరుణాకుమారి (40) తమ బంధువులతో కలిసి తుని మండలం తాళ్లూరు గ్రామానికి వెళ్లారు. అక్కడ సూర్యనారాయణ అన్న కుమార్తెకు పెళ్లి సంబంధం నిశ్చయం చేసుకుని, తిరిగి తమ స్కూటర్‌పై సామర్లకోట బయలుదేరారు.

మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో వారు ఎన్ హెచ్ 216 రోడ్డులో చేబ్రోలు ఆదర్శ కాలేజీ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో వెనుక కారులో వస్తున్న వారి మిగిలిన బంధువులు ఫోన్ చేసి, భోజనాల కోసం కత్తిపూడికి తిరిగి రమ్మని కోరారు. దీంతో ఆ దంపతులు తమ స్కూటర్‌ను కత్తిపూడి వైపు తిప్పి ప్రయాణమ్యారు.

**అతివేగమే ప్రాణం తీసింద**

దుర్గాడ జంక్షన్ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన ఒక లారీ, ఎటువంటి హారన్ కొట్టకుండా వీరి స్కూటర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ స్కూటర్‌తో సహా రోడ్డుపై పడిపోయారు. స్కూటర్ నడుపుతున్న వెంకట సూర్యనారాయణ తల మీదుగా లారీ చక్రాలు దూసుకుపోవడంతో ఆయన తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందారు. అరుణాకుమారికి కూడా తీవ్ర గాయాలు కావడంతో ఆమె కూడా సంఘటనా స్థలంలోనే కన్నుమూశారు.

**అనాథగా మారిన కుమార్తె**

మృతుడు వెంకట సూర్యనారాయణ సామర్లకోటలోని ఎఫ్‌సీఐ గోడౌన్స్‌లో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వీరికి ధరణి (20) అనే కుమార్తె ఉంది. ఆమె ప్రస్తుతం రాజమండ్రిలోని గౌతమి కాలేజీలో చదువుతోంది. ఒకేసారి తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కుమార్తె ధరణిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. గొల్లప్రోలు ఎస్ఐ నౌడ్ రామకృష్ణ కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# యూటీఎఫ్‌కు కేశవరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి







**డోన్, జూన్ 7 (ప్రజా జ్యోతి)** డోన్ మండలం ఉడుములపాడు ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా సేవలందించి, ఇటీవల పదవీ విరమణ పొందిన కల్లా కేశవరెడ్డి గారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం స్థానిక సాయి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అధ్యక్షులు ధర్మారం సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు షణ్మూర్తి, మండల విద్యాధికారి రఘునాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సురేష్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, 1990లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన కేశవరెడ్డి 36 సంవత్సరాలపాటు విద్యారంగానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. నిరాడంబర జీవనం గడుపుతూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గత పదేళ్లుగా డోన్ పాత బస్టాండ్ సమీపంలోని తన ఇంటిని తక్కువ అద్దెతో యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయానికి అందించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ డోన్, ప్యాపిలి మండల శాఖల నాయకులు కేశవరెడ్డి గారిని శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానిం చారు. ఎస్టీయూ మండల శాఖ ప్రతినిధులు, బంధుమిత్రులు, సహచర ఉపాధ్యాయులు కూడా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో రామచంద్రుడు, రామకృష్ణారెడ్డి, శంకరయ్య, మాణిక్యం శెట్టి, రామమూర్తి, సుదర్శన్, మనోహర్ రెడ్డి, లతీఫ్, ఇక్బాల్, రమణ, మురళిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలలతో పోరాడి యువకుడి ప్రాణం కాపాడిన పోలీసులు



**సూర్యలంక బీచ్‌లో సాహసోపేత రక్షణ. సమయస్ఫూర్తితో తప్పిన విషాదం**

**బాపట్ల, జూన్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సూర్యలంక సముద్ర తీరంలో అలల ఉధృతికి లోనై మునిగిపోతున్న యువకుడిని స్థానిక, మెరైన్ పోలీసులు సాహసోపేతంగా రక్షించి ప్రాణాలు కాపాడారు. పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పడంతో యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం సెలవు దినం కావడంతో సూర్యలంక బీచ్‌కు సందర్శకుల రద్దీ పెరిగింది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక, మెరైన్ పోలీసులు సముద్ర తీరంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పొన్నూరుకు చెందిన కుమ్మరిగుంట కార్తీక్ (18) సముద్రంలో స్నానం చేస్తుండగా ఒక్కసారిగా అలల తీవ్రత పెరగడంతో లోతైన నీటిలోకి కొట్టుకుపోయాడు. సహాయం కోసం అతడు కేకలు వేయడంతో విధుల్లో ఉన్న పోలీసులు వెంటనే స్పందించారు.లైఫ్ జాకెట్లు, లైఫ్ బోయ్‌ల సహాయంతో సముద్రంలోకి దిగిన పోలీసులు యువకుడిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. అనంతరం ప్రథమ చికిత్స అందించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. యువకుడి ప్రాణాలను కాపాడిన పోలీసుల సేవాభావాన్ని యాత్రికులు ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సముద్రతీరాలకు వచ్చే యాత్రికులు, పర్యాటకులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెచ్చరికలను నిర్లక్ష్యం చేసి లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని తెలిపారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగరాదని, భద్రతా సూచనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.సముద్రంలో మునిగి పోతున్న యువకుడిని రక్షించిన ఔట్‌పోస్ట్, స్థానిక, మెరైన్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారి సమయస్ఫూర్తి, ధైర్యసాహసాల వల్లే ఒక యువకుడి ప్రాణం నిలిచిందని కొనియాడారు.

## కౌతాళంలో న్యూ గోల్డెన్ బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ యువ నాయకులు దాట్ల సుబ్బరాజు



**కౌతాళం, జూన్ 07 ప్రజా జ్యోతి** దాట్లసుబ్బరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇలాంటి వ్యాపారాలు ఎంతో దోహదం చేస్తాయి అని యజమానులను అభినందిస్తూ కేకులు స్వీట్లు హాట్స్ వంటివన్నీ ఒకే చోట లభించడం స్థానికులకు ఎంతో అనుకూలంగా ఉంటుం ది లాభాలతోపాటు కస్టమర్ల నమ్మకా న్ని గెలు చుకోవడం ముఖ్యం ఈ సంస్థ నిర్వా హకులు ఆ దిశగా అడుగులు వేస్తూ విజయం కావా లని కోరుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి రాజు, డాక్టర్ అప్పులు, దాట్ల ఫాలోవర్స్ పాల్గొన్నారు వచ్చిన అతిథులందరికీ బేకరీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లప్పుడూ నాణ్యమైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## చిన్నారుల సమగ్ర వికాసానికి అంగన్‌వాడీలకు శిక్షణ




**బాపట్ల జూన్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కృత్రిమ మేధస్సు ఆధారిత బాలల అభివృద్ధి గుర్తింపు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పీడీ రాధా మాధవి, సీడీపీఓ లక్ష్మీపార్వతి సూచించారు. ఆదివారం దరివాది కొత్తపాలెం మున్సిపల్ హైస్కూల్‌లో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన డాక్టర్ గోపికృష్ణ చిన్నారుల్లో గుర్తించాల్సిన నాలుగు ప్రధాన అభివృద్ధి సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆటిజం, అతిచురుకుదనం--ఏకాగ్రత లోపం వంటి సమస్యల లక్షణాలు, వాటిని ముందస్తుగా గుర్తించే విధానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు గర్భధారణ నుంచి చిన్నారి రెండేళ్ల వయస్సు వరకు తీసుకోవాల్సిన సంరక్షణ, బాల్య దశ అభివృద్ధి, నవచేతన యాప్ వినియోగం, గుర్తింపు ప్రక్రియపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ అందించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శశిదేవి, ఎస్. శేషుకుమారి, పి. విజయలక్ష్మి పాల్గొన్నారు. మండలంలోని 49 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో పాల్గొని చిన్నారుల అభివృద్ధి గుర్తింపు ప్రక్రియపై అవగాహన పెంపొందించుకున్నారు.

## వైసీపీ విస్తృతస్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ముదునూరి



**భీమవరం :జూన్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గంలోని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విస్తృతస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, రానున్న రాజకీయ కార్యాచరణపై నాయకులు చర్చించారు.పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, చెరుకువాడ శ్రీరంగనాథరాజు,ఎమ్మెల్సీ కౌవూరు శ్రీనివాస్, పార్లమెంట్ ఇన్‌చార్జ్ గూడూరు ఉమాబాల, భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల హరి గోపాల్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు హైస్కూల్లో జూన్ 8 న AI ఆధారిత ECD స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం

**---- కూటమి ప్రభుత్వం ఆదేశాలతో చేపటనున్న కార్యక్రమం..**

**----ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో చేపటనున్న ఒక్క రోజు శిక్షణ..**

**కాకినాడ జిల్లా జూన్ 7 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు నవచేతన లో భాగంగా రేపు అనగా జూన్ 08వ తేదీన ప్రత్తిపాడు జెడ్పీ హైస్కూల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి చిన్నారి సమగ్ర అభివృదే లక్ష్యంగా "నవచేతన" కార్యక్రమంలో భాగంగా, 0--6 సంవత్సరాల పిల్లల కోసం ఆధారిత ఝుతీశ్రీఎ జప్ట్రఅశ్రీఎప్ట్రశీశీఎ ణవజవశ్రీశీజూఎవత్ స్క్రీనింగ్ నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలకు జూన్ 08, 2026న ప్రత్తిపాడు జెడ్పీ హైస్కూల్‌లో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొననున్నారని. నవచేతన యాప్ ద్వారా పిల్లల అభివృద్ధిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసి, అభివృద్ధి ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు అవసరమైన విధానాలపై వారికి అవగాహన కల్పించనున్నారన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, ఈ దశలో సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణ, అభ్యసన అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. నవచేతన కార్యక్రమం ద్వారా పిల్లలలో 4ణలు దీఅతీప్ట్ర, ణఅంఝుంవం, ణవటఅఎఅవఅఎఅవం, ణవజవశ్రీశీజూఎవత్ఝుశ్రీ ణవశ్రీఝుఎం అఅఎశ్రీబఎఅఅస్ట్ర ణఅయిఝుఎఅశ్రీఙ్అవం) ను ముందస్తుగా గుర్తించి తగిన సేవలకు అనుసంధానం చేయవచ్చని వివరించారు. నవచేతన యాప్ ద్వారా పిల్లల స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞానాత్మక అభివృద్ధి, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి అంశాలను అంచనా వేయవచ్చని తెలిపారు. స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన పిల్లలను అవసరమైన సందర్భాల్లో వైద్య సేవలు, సేవలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. నవచేతన కార్యక్రమం కేవలం స్క్రీనింగ్ సాధనం మాత్రమేనని, ఇది నిర్ధారణ (ణఝుప్ట్రఅశీంఅం) కాదని, తుది నిర్ధారణను వైద్య నిపుణులు నిర్వహిస్తారని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను బాలల సమగ్రాభివృద్ధి కేంద్రాలుగా మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు సమయానికి హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



# పీజీఆర్ఎస్‌కు వచ్చే ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**అర్జీదారులకు కలెక్టర్ కీలక సూచనలు**

**1100కు కాల్ చేసి ఫిర్యాదుల స్థితి తెలుసుకోవచ్చు**

**బాపట్ల జూన్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు గతంలో వచ్చిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి కొత్త అర్జీలను స్వీకరించనున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారిని పీజీఆర్ఎస్‌కు తీసుకురావద్దని కలెక్టర్ సూచించారు. వారి తరపున కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధులు అర్జీలు అందజేయవచ్చన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. గతంలో సమర్పించిన ఫిర్యాదుల పరిష్కార స్థితి తెలుసుకోవాలనుకునే వారు రాష్ట్ర ప్రభుత్వ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1100ను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే 'మీకోసం' పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలు పీజీఆర్ఎస్ వేదికను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజా వినతులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



# కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పై మామిడికాయల వ్యాపారుల దౌర్జన్యం అన్నవరం చెక్పోస్ట్ నుంచి తేటగుంట పరిధి వరకు

**కాకినాడ జిల్లా జూన్ 7 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** తుని నియోజకవర్గం తేటగుంట పరిధి పాత చెక్పోస్ట్ వద్దకు మామిడికాయలు వ్యాపారులు వ్యాపారం పేరుతో దౌర్జన్యం అండ్ రౌడీయిజం ప్రదర్శిస్తున్న వైనం చాలా దురదృష్టకరమైనటువంటి విషయం మామిడికాయలు రేటు ఎంత అని అడిగినందుకు నీవు ఎవరు అడగడానికి నా ఇష్టం వచ్చినట్టు అమ్ముతాను అని సమాధానం ఇవ్వగా నేను ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ అని చెప్పడం జరిగింది, నువ్వు రిపోర్టర్ అయితే నాకేంటి రా? మీ రిపోర్టర్లు నన్ను ఏమి పీకుతారు అని వారు సమాధానం ఇచ్చినారు, అదేవిధంగా మీరు ఏ పర్మేషన్ తో రోడ్ సైడ్ వ్యాపారం చేస్తున్నారు అని నేను వారిని అడిగాను,దానికి గాను వారు మా ఇష్టం వచ్చినట్లు అమ్ముతాను, నువ్వు ఎవడురా ఏం చేసుకుంటావో చేసుకో లంజా కొడకా అని దుర్భాషలాడి నన్ను తిట్టడం జరిగింది, అందుకుగాను నేను వెళ్ళిపోతుంటే నన్ను వెంబడించి కిలోమీటర్ నర బైక్ మీద వెంబడించారు దానికి నేను ప్రాణ భయంతో అన్నవరం రిపోర్టర్ ప్రసాద్ గారి దగ్గరకు రావడం జరిగింది అప్పుడు ఆయన నాతో వచ్చి వారిని ఆయన అడిగారు, అప్పుడు ఆయన ఏమిటి గొడవ అని అడిగినారు అప్పుడు వారు నువ్వు ఎవరివి అడగడానికి దొబ్బె అని దుర్భసలాడడం జరిగింది,అప్పుడు మేము 112 కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, అప్పుడు పోలీసు వారు తక్షణమే వచ్చి వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కి తీసుకెళ్లినారు మార్గమధ్యలో వారు ఎవరితోనో ఫోన్ చేయించుకుని మధ్యలో ఆగిపోయారు అందుకుగాను మేము సదరు రూరల్ ఎస్సై గారికి రాతపూర్వకంగా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, అక్కడ ఏఎస్ఐ సూరిబాబు గారు కంప్లైంట్ తీసుకుని వారిని రేపు పిలిచి వారిని ఎంక్వయిరీ చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మామిడికాయ వ్యాపారులు నాగు మరియు ప్రసాద్ అనే ఇద్దరు వ్యాపారులు ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ పై దౌర్జన్యం చేయడంతో పాటు కొట్టడానికి ప్రయత్నించారు, ఇదేమిటి అని అడిగినందుకు నోటికి వచ్చిన మాటలన్నీ మాట్లాడి బూతులు తిట్టి నువ్వు రిపోర్టర్ అయితే మాకు ఏంటి,పర్మిషన్ తో సంబంధం ఏంటి మా ఇష్టం ఏం చేసుకుంటావో చేసుకో అని కాలర్ పట్టుకుని కొట్టడానికి ప్రయత్నం చేసి వెంబడించి దౌర్జన్యం చేశారు ఈ విషయమై ఆన్లైన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు వచ్చి వాళ్ళ అదుపులో తీసుకోవడం జరిగింది,ఇక్కడ అన్నవరం సమీపాన తేటగుంట పరిధిలో జరుగుతున్న అరాచకం ఈ విషయమై ఇలాంటి వ్యక్తులపై హైవే ఆఫీసర్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ వారు చర్యలు తీసుకోవాలని తక్షణమే మామిడికాయలు అధికమాతాధిలో కెమికల్స్ వాడుతూ జనాలు ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక స్టాఫ్ రిపోర్టర్ గా అధికారులందరికీ నా విన్నపం వారు వ్యవహార శైలి చూస్తే డ్రగ్స్ తీసుకున్న వారు లా అనిపిస్తుంది ఎందుకంటే ఎవరు ఏం చెప్పినా వాళ్ళు వినటం లేదు మూర్ఖంగా మనుషులపై కొట్టడానికి అవసరమైతే చంపడానికి ప్రయత్నం చేసే వాళ్ళ లా అనిపించారు.



# కల్పనాయుని చెరువులో విందు వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి

**రామాపురం జూన్ 7 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామంలో వేల్పుల చిన్నప్ప కుమారుడు వైఎస్సార్సీపీ యువ నాయకుడు రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, గడికోట మోహన్ రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న నాయకులకు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.వైఎస్సార్సీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, మాజీ సర్పంచ్‌లు వెంకట సుబ్బారెడ్డి, కృష్ణయ్య, వెంకట్రామి రెడ్డి, నాయకులు గజేంద్ర రెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సగినాల శివ శంకర తదితర నాయకులు,కార్య కర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# బేతంచెర్లలో రౌడీషీటర్లకు సీఐ కౌన్సెలింగ్



**బేతంచెర్ల, జూన్ 7 (ప్రజా జ్యోతి)** గతంలో నేరాలకు పాల్పడిన వారు ఇకపై అలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు సూచించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని కోరారు. సమాజంలో మంచి పేరు సంపాదించుకుని కుటుంబ సభ్యులకు ఆదర్శంగా నిలవాలని హితవు పలికారు. ఎలాంటి గొడవలు, వివాదాలు, నేరాలకు పాల్పడకుండా శాంతియుత జీవనం గడపాలని సూచించారు. నేరాలకు పాల్పడినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం రౌడీషీటర్లతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, భవిష్యత్తులో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

# వలిమ కార్యక్రమానికి హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె:జూన్=07 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన ముల్లా చాంద్ భాషా కుమారుడు ముల్లా ఇర్షాద్ వలిమా కార్యక్రమానికి హాజరు అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గడ్డం అమీర్ భాషా ,గడ్డం ఇదుర్ సాహెబ్,గడ్డం నబీ సాహెబ్, నాగ శేషుడు, ఇద్రు బాషా, గడ్డం బాషా,కొలిమి మాబాషా, జి టి .శ్రీనివాస రెడ్డి, జి జాఫర్,షేక్షావలి,గడ్డం ఆఖాని భాషా,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో బహుకరణ వేసవి విజ్ఞాన శిబిరము ముగింపు వేడుకలు

**విద్యార్థులకు సర్టిఫికెట్స్ బహుకరణ**



**నందవరం జూన్ 07(ప్రజాజ్యోతి)** :మండల కేంద్రం శాఖ గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి వై శివరామప్రసాద్ బహుకరణ ఆధ్వర్యంలో గత నెల 28-04-2026 నుండి ఈ నెల 06-06-2026 వరకు దాదాపు 32 రోజులుగా జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ఈ రోజు 07-06-2026 న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం టీడీపీ నేత రాజోలి గజేంద్ర నాయుడు అజయ్ కేసన్న రామాంజినేయులు ఆశా వర్కర్ లో భాగంగ 20 విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక పఠనము గావించి తదుపరి ముగింపు వేడుకల్లో విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరించారు . ముఖ్యముగా మీరు ప్రతి దినం చదవడం మర్చిపోవద్దని చదవడం వల్ల జ్ఞానం అభివృద్ధి చెందుతుందని హితము పలికారు.ప్రతి దినం గ్రంథాలయాన్ని దర్శించి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రంథాలయ అధికారి హితము పలికారు. తదుపరి వీరికి స్వీట్స్, పద పరీక్ష. పెన్సిల్ బాక్స్. రంగు. పెన్ , గ్రంథాలయ అధికారి వై శివరామప్రసాద్ అందజేశారు.

# జగ్జీవన్ సమైక్య నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





**తాళ్లపూడి, జూన్ 4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక పంచాయతి పరిధి లోని పైడిమెట్ట గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ కమిటీ నూతన అధ్యక్షుని గా జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు పదవీ బాధ్యతలు స్వీకరించే కార్యక్రమం ఆదివారం పైడిమెట్ట మాదిగ కమ్యూనిటీ హాల్ వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ గ్రామం అంతా ఐక్యతగా ఉండి, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భం గా సిర్ర గోపి, కొప్పాక జవహర్, పుష్పరాజ్, దుర్గారావు మాస్టర్, కొల్లి దుర్గారావు, చంద్ర శేఖర్, గ్రామస్థులు, తమ సామాజిక వర్గం, కమిటీ సభ్యులు తనపై నమ్మకం తో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అధ్యక్షునితో పాటు, ఉపాధ్యక్షులు కొల్లి చినబాబు, కార్యదర్శి కొడమంచిలి విమల్ రాజు, సహాయకార్యదర్శి జొన్నకుటి రమేష్, కార్యదర్శి ఆంథోని రాజు లు ప్రమాణ స్వీకారం చేశారు.

# నేరాలు లేని సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని: డి.ఎస్.పి. శ్రీనివాస్

**శక్తి యాప్ పై మహిళలకు అవగాహన కల్పించిన డీఎస్పీ శ్రీనివాస్**

**గుంతకల్లు జూన్ 7(ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణే ధ్యేయంగా గుంతకల్లు డిఎస్పి శ్రీనివాస్ ఆదివారం గుంతకల్లు పట్టణంలోని గంగానగర్ లో మహిళలకు డైల్ 112 సర్వీస్, శక్తి యాప్ మరియు స్త్రీ శక్తి పోర్టల్ సేవలపై అవగాహన కల్పిస్తూ, సేవలు ఎలా ఉపయోగించు కోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ మాట్లాడుతూ.. మహిళల రక్షణ, భద్రత కోసం చట్టంలో ఉన్న పలు రక్షణ నిబంధనలను, వివిధ చట్టాల లోని ముఖ్యమైన నిబంధన లను మహిళలకు వివరించా రు. ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం 'డైల్ 112' సర్వీస్, 'శక్తి యాప్, మరియు 'స్త్రీ శక్తి పోర్టల్' సేవలను ఉపయోగించుకోవాలని, అదేవిధంగా సమాజంలో మత్తుప దార్థాలు (డ్రగ్స్) మరియు ఇతర దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలు, సామాజి క రుగ్మతలు, రోడ్డు ప్రమాదా లు, మరియు నేరాలకు పాల్పడితే ఎదుర్కోవాల్సిన చట్టపరమైన తీవ్ర పరిణామా ల గురించి ప్రజలకు స్పష్టంగా వివరించారు.



ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ, నేరాలు లేని సురక్షిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వన్ టౌన్ సీఐ మనోహర్, కసాపురం ఎస్ఐ వెంకట స్వామి, గుంతకల్లు తహశీల్దార్, స్థానిక మాజీ కౌన్సిలర్లు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# నేరాల రహిత సమాజ స్థాపనే పోలీసుల లక్ష్యం






**సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి**

**ఎటపాక సీఐ వి. కృష్ణ, పోలవరం మహిళా పీఎస్ సీఐ ఎం. కన్నపరాజు పిలుపు**

**రాంగోపాలపురంలో పోలీసుల అవగాహన కార్యక్రమం**

**ఎటపాక, జూన్ 07 (ప్రజాజ్యోతి):** ఆధునిక సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు, యువతను పక్కదారి పట్టిస్తున్న గంజాయి మహమ్మారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఎటపాక మండలం రాంగోపాలపురం గ్రామంలో సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, రహదారి భద్రత, మహిళల రక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వి. కృష్ణ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మండలంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అలాగే రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం పోలవరం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ పలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొంటే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా పోలీసులు, గ్రామస్తులు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై పలు సూచనలు అందించారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు

ఎస్సై సంతోష్ కుమార్

గూడ్స్ వెహికల్ పై కేసు నమోదు

**ప్రజాజ్యోతి జూన్ 7 చింతూరు** వస్తువులు తరలించే వాహనంలో మనుషులను చేరవేస్తే కేసులు పెడతాం. అని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ,చింతూరు ఏ ఎస్ పి హేమంత్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం నుండి కోరుకొండకు వెళ్లే బొలెరో వాహనంలో సుమారు 20 మందికి ప్రయాణం చేస్తుండగా ఎస్ఐ సంతోష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు . అనంతరం మోటా ర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు సం బంధిత పత్రాలు సమర్పిం చినట్లు తెలిపారు. .ఇకపై నిబం ధనలకు విరుద్ధంగా కూలీలను గాని, విహార యాత్రలకు వచ్చే వారు గానీ వస్తు రవాణా చేసే వాహ నంలో ప్రయాణిస్తే వాహ నాన్ని సీజ్ చేసి సంబం ధిత యజమానిపై కేసులు నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు . చింతూరు నుండి మారేడుమిల్లి వెళ్ళు వాహనాల్లో ఘాటి రహదారిలో ఎట్టి పరిస్థితుల్లో గూడ్స్ వెహికల్ లో మనుషుల్ని ఎక్కి ప్రయాణించవద్దని తెలియజేశారు .అదేవిధంగా మైనర్లకు కూడా వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలియజేశారు . మైనర్లకు వాహనాలు ఇచ్చినచో వాటిని కూడా సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.



# యోగాంధ్ర 2026 ను విజయవంతం చేయాలి

**- జూన్ 7 నుండి 21 వరకు మండలంలో యోగా శిబిరాలు**

**- ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి**

**- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రజల్లో పెంపొందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలంలో గ్రామ పంచా యతీలలో , స్వర్ణ సచివాల యంలో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు యోగా సాధన చేయించడం జరుగుతుం దన్నారు. ఈ నెల 7 నుండి 9 వ తేదీ వరకు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 10 నుండి 12 వ తేదీ వరకు మండల స్థాయి పోటీలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు , యువత ,మహిళలు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని ,మానసిక సమతుల్యతను పెంపొందించే జీవన విధానం అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను దినచర్యగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునేవారు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(ఎవర్ ఎఫ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు. హైదరాబాద్ వార్తలు అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫీ, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు. సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.

# లిక్కర్ స్కాం లో ఇరుకున్న కవిత కూడా మా అధినేత గురించి మాట్లాడడమే

**జనసేన నాయకుడు పప్పి రెడ్డి మహేశ్వర్ రెడ్డి**



**రాయచోటి జూన్ 07 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి జనసేన పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించిన రాయచోటి జనసేన పార్టీ ముఖ్య నాయకులు పప్పి రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పై తెలంగాణ టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత లేని పోనీ ఆరోపణలు,అవాకులు, చవాకులు పేలుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ,తెలంగాణ మీ జాగీరు కాదు అని ,గద్దర్ కి క్షమాపణలు చెప్పాలని విమర్శలు చేస్తుంది.అలాగే తెలంగాణ మేధావుల ముసుగులో ఉండే పెయిడ్ ఆర్టిస్టులు కొంత మంది నోటికి వచ్చినట్లు ఇష్టానుసారం మా అధినేత పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.మా అధినేత పై విమర్శలు చేసే వారికి ముందుగా మీరు ఏ నాడైనా ఎవరికైనా తెలంగాణ ప్రాంతంలో ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు వారికి మీ జేబు లో నుంచి ఏ ఒక్క రూపాయి అయినా ఆర్థిక సాయం చేశారా? అండగా నిలబడ్డారా? మీరు విమర్శలు చేసే మా అధినేత ఆదిలాబాద్ జిల్లా మారుమూల తాండా ప్రాంతంలో ఆయన సొంత నిధులతో త్రాగడానికి నీటి బోరు వేయించి ఆ ప్రాంత వాసులకు ఏ నాయకుడు, ఏ అధికారి చేయలేని పని చేసి చూపించిన నాయకుడు మా పవన్ కళ్యాణ్ తెలంగాణ కళాకారులని గుర్తించి ప్రోత్సహిస్తూ తన సినిమా లలో వాళ్ళకి పాటలు రాసే అవకాశాలు కానీ రచయితలుగా అవకాశాలు కల్పిస్తూ,వాళ్ళు కష్టాల్లో ఉన్నారని అనిపిస్తే వాళ్ళకి ఆర్థిక సాయాలు చేస్తూ,అండగా నిలబడుతూ తెలంగాణ కళాకారుల పట్ల తనకున్న ప్రేమ నీ ఎన్నో సందర్భాల్లో వ్యక్తపరిచారు మా నాయకుడు తెలంగాణ లో 2024 లో వరదలు వచ్చినపుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఒక కోటి.50 లక్షల రూపాయల చెక్ ను అందజేసి తెలంగాణ ప్రజలపట్ల తనకున్న ఇష్టాన్ని , విపత్కర పరిస్థితిలో అండగా నిలబడే సహృదయ స్వభావం కలిగిన వ్యక్తి మా నాయకుడు పవన్ కళ్యాణ్ అని నిరూపించారు.నల్గొండ జిల్లాలో యురేనియం తవ్వకాలు జరుగుతున్నపుడు తన పార్టీ కార్యకర్త శివ ద్వారా ఆ విషయాన్ని తెలుసుకొని అక్కడ ప్రాణ నష్టం జరుగుతుంది అని తెలుసుకొని అఖిల పక్ష సమావేశం నిర్వహించి ప్రజా సమస్యల పట్ల తనకున్న చిత్తశుద్ధి, అంకితభావం అర్థం అయ్యేలా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరూపితం చేసిన వ్యక్తి మా నాయకుడు గద్దర్ లాంటి వ్యక్తి నీ సొంత అన్న గా భావించి ,వారు కష్టం లో ఉన్నపుడు వారికి అండగా ఏ ఒక్కరూ తెలంగాణ నాయకులు నిలబడక పోతే గద్దర్ కి ఆర్థిక పరంగా చివరి వరకు అండగా నిలబడిన వ్యక్తి మా నాయకుడు పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి ఒక రాష్ట్రానికి ఒక ప్రాంతానికి పరిమితం అయ్యే వ్యక్తి కాదు ఈ దేశానికి ఈ సమాజానికి అవసరమైన వ్యక్తి పవన్ కళ్యాణ్ ఆయన ఆశయ, సిద్ధాంతాలు నేడు యువతి యువతకులతో పాటు ప్రజలు కూడా ఆకర్షితులై ఆయన తో నడవాలని ఎంతో మంది భావిస్తూ ఆయనకి మద్దతు పలుకుతూ,దేశం లోని ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ లో చేరుతున్నారు అంటే ఆయన వ్యక్తిత్వం అటువంటిది ఆయన భావాలు సిద్ధాంతాలు అలాంటివి అటువంటి నాయకుడైన పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే ముందర ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి మా నాయకుడు పెట్టిన జనసేన పార్టీ పుట్టిందే 2014 సంవత్సరం హైదరాబాద్ నందు తెలంగాణ గడ్డమీద తెలంగాణ ఆట పాట ఆయనకు ఎంత ఇష్టమో బహిరంగంగా అనేక సందర్భాలలో మా నాయకుడు వ్యక్తపరుస్తూనే ఉన్నారు.లిక్కర్ స్కాం లో ఇరుకొని తీహార్ జైల్ జీవితం గడిపిన కవిత మీ నాన్న టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అని పార్టీ ఇతర రాష్ట్రాలలో ప్రచారాలు చేసుకోవచ్చు మా నాయకుడు మాత్రం తెలంగాణలో పుట్టిన పార్టీ కార్యక్రమాలు కానీ ప్రచారం గానీ చేసుకోకూడదా ఇదెక్కడి న్యాయం ఈ భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం ఎవరైనా పార్టీ పెట్టవచ్చు ప్రచారాలు చేసుకోవచ్చు అది వాళ్ళ నైతిక హక్కు ఆ విధంగా పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి జనసేన పార్టీ తరఫున ప్రచారాలు చేసుకోవచ్చు సభలు నిర్వహించుకోవచ్చు ఆపే ధైర్యం ఏ ఒక్కరికి లేదు కాబట్టి మా నాయకుడి పై విమర్శలు చేసే ముందర మీరు మీ స్థాయికి తగ్గట్టు మాట్లాడుతున్నారా లేదా అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని ఈ సందర్భంగా తెలియజేస్తూ అన్నిటికన్నా ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి ఈ రాష్ట్రానికి ఈ దేశానికి చాలా అవసరం దిక్సూచి అని తెలియజేస్తూ గొప్ప మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మా అధినేత పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే ముందర ఆచితూచి మాట్లాడాలని ఆయన పై ఇలా విమర్శలు చేస్తూ ఉంటే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదురుకుంటారని హెచ్చరిక చేస్తూ రాయచోట జనసేన పార్టీ తరఫున మీ వైఖరి నీ తప్పు బడుతూ మీ విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి జనసేన పార్టీ సమన్వకర్త పఠాన్ మహమ్మద్ అలీ, వీర మహిళ పద్మావతి,జనసేన నాయకులు ప్రదీప్, బుడ్డా నాగ భూషణం,రెడ్డి ప్రసాద్ నాయుడు,వెంకీ, విజయ్,నిమ్మనపల్లి పవన్ కుమార్, సంజీవ,వీరేంద్ర, నన్నేశ్వర, నరసింహులు, రమేష్ మరియు జన సైనుకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరదలపై ఐటిడిఏలో సమీక్ష సమావేశం

**ముంపు గ్రామాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన**

**వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్**

**సమస్యల పరిష్కారానికి సానుకూల హామీ ఇచ్చిన కలెక్టర్**



**ఎటపాక, జూన్ 07 (ప్రజాజ్యోతి):** రానున్న గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని చింతూరు ఐటిడిఏ భవనంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎటపాక మండలంలోని ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ దృష్టికి వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ తీసుకెళ్లారు.వరదల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు సహాయ చర్యలపై కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, ఐటిడిఏ పీఓ శుభం నొక్వాల్, చింతూరు ఏఎస్పీ బి. హేమంత్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎటపాక మండలం తరఫున వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోదావరి వరదల సమయంలో మండలంలోని ముంపు గ్రామాల్లో విద్యుత్ అంతరాయాలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని, నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. 2022 వరదల సమయంలో ఎటపాక మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు ముంపునకు గురైన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుతం ఉన్న కరకట్టను పొడిగించి కొత్త కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా బోర్లను మరమ్మతు చేయాలని, గత వరదల సమయంలో బోట్లు, పడవలు సమకూర్చిన యజమానులకు ఇప్పటికీ చెల్లించని బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. రానున్న వరదలను దృష్టిలో ఉంచుకుని రెండు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే పంపిణీ చేయాలని, నిత్యావసర వస్తువులను ముంపు గ్రామాలకు సమీపంలోని స్టాక్ పాయింట్లకు ముందుగానే తరలించాలని సూచించారు. ఈ సమస్యలపై స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్, గత వరదల సమయంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రేషన్ బియ్యం, నిత్యావసర వస్తువులను ముందుగానే స్టాక్ పాయింట్లకు తరలిస్తామని, విద్యుత్ అంతరాయం లేకుండా నూతన విద్యుత్ లైన్ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.తమ సమస్యలను ఓర్పుగా విని సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌కు వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## దిగివస్తున్న బంగారం ధర..

## వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

# సంపాదకీయం

## నక్సల్ ముక్త్ భారత్‌కు కొత్త సవాళ్లు!

వామపక్ష తీవ్రవాదం నుంచి భారత్‌ను విముక్తం చేసే లక్ష్యాన్ని సాధించినట్టు ఈ ఏడాది మార్చి మాసాంతంలో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ లక్ష్య పరిపూర్తి అంతర్గత భద్రతా రంగంలో ఒక కీలక విజయం. అయితే భౌతిక ఆవరణంలో నక్సలిజం బలహీనపడుతున్నప్పటికీ, దానికి మద్దతుగా పనిచేసే ఒక అంతర్జాతీయ భావజాల నెట్‌వర్క్ ఇంకా చురుకుగా కొనసాగుతూ, కొత్త కథనాల నిర్మాణంతో నక్సలైట్ ఉద్యమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. యూరప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాలలో ఉన్న సంస్థలు, ప్రచురణలు, కార్యకర్తల సమూహాలు, సిద్ధాంత వేదికలు కలిసి ఒక సమన్వయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఇవి ఆదివాసీలు, కార్మికులు, అట్టడుగువర్గాలపై అణచివేతకు పాల్పడే రాజ్యంగా భారతదేశాన్ని చిత్రీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాయి. ఆ సంస్థలు, వేదికలు సృష్టిస్తున్న, వెలువరిస్తున్న కథనాలు రాజ్య వ్యవస్థను దోపిడీ యంత్రాంగంగా చూపిస్తూ, సాయుధ పోరాటాన్ని సమర్థించే మావోయిస్టు సిద్ధాంతంతో ముడిపడి ఉన్నాయి. ఆస్ట్రేలియాలోని రెడ్--స్పార్క్, అమెరికాలోని బ్యాన్డ్ థాట్ వంటి కొన్ని అంతర్జాతీయ వేదికలు మావోయిస్టు భావజాలాన్ని బహిరంగంగా ప్రచారం చేస్తున్నాయి. సాయుధ పంథాను సమర్థించే సైద్ధాంతిక పత్రాలతో సహా సీపీఐ (మావోయిస్టు) భావజాలానికి అనుకూలంగా ఉన్న వ్యాసాలు, పుస్తకాలను పునః ప్రచురిస్తున్నాయి. అలాగే, సాయుధ పోరాటాన్ని సమర్థిస్తున్న 'ఇంటర్నేషనల్ కమిటీ టు సపోర్ట్ ది పీపుల్స్ వార్ ఇన్ ఇండియా' నెట్‌వర్క్‌లు అంతర్గత భద్రతకు భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ, సాయుధ ఉద్యమానికి నైతిక మద్దతు సమీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. తీవ్రవాద వ్యతిరేక చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నదని అవి ఆరోపిస్తున్నాయి. డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ ప్రచురణలు ఈ కథనాల వ్యాప్తికి సాధనాలు. భౌతికంగా బలహీనపడిన ఉద్యమాలను భావజాల స్థాయిలో నిలబెట్టేందుకు ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. జర్మనీకి చెందిన ఙవఎశీశ్రీఎవణఅవఅవఅ, అమెరికా/ ఫ్రాన్స్‌కు చెందిన ుష్ట్రవ =వస ఎవతీఖశ్రీస వంటి భావజాల వేదికలు భారత ప్రభుత్వ అంతర్గత భద్రతా చర్యలను ఒక క్రమ పద్ధతిలో సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్కోణంతో పునర్వ్యాఖ్యానిస్తున్నాయి. రెండో స్థాయి కార్మిక, హక్కుల పరిరక్షణ వేదికల ద్వారా ఆ కథనాలకు విశేష ప్రచారం లభిస్తోంది. ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కన్ఫడరేషన్ (ఐటీయూసీ), వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టీయూ) వంటి అంతర్జాతీయ కార్మిక సంస్థలు భారత కార్మిక సమస్యలపై తరచూ స్పందిస్తుంటాయి. అయితే, భారతదేశంలో వ్యవస్థాగత దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతున్నదనే అభిప్రాయాన్ని అంతర్జాతీయ సమాజంలో కలిగించడమే ఈ నివేదికల లక్ష్యంగా ఉంటోంది. బెల్జియంకు చెందిన ఎఱఖ ఝఎజూవంఱఅఖ వంటి సంస్థలు కొన్నిసార్లు దేశీయ నిరసనలను విస్తృత ప్రభుత్వ వ్యతిరేక కథనాలతో అనుసంధానిస్తున్నాయి. నక్సల్స్ అనుకూల అంతర్జాతీయ కథనాల సృష్టిలో విద్యావేత్తల, మేధావి వర్గాల ప్రమేయం ప్రముఖంగా ఉంటోంది. బ్రిటన్‌కు చెందిన అల్పా షా, జర్మనీకి చెందిన కాళికా మెహతా తదితర వ్యాఖ్యాతలు భీమా కోరేగావ్ కేసుల వ్యవహారాలను ప్రస్తావిస్తూ వ్యవస్థాగత అణచివేతపై పలు వాదనలను ముందుకు తెచ్చారు. అటువంటి ఘటనలను ఎంపిక చేసుకుని వాటిని ఒకే దృక్కోణంతో విశ్లేషించడం, వివరించడం మేధా నిష్పాక్షికతను తెలియజేస్తుందా? పైగా ఆ పాక్షిక విపులీకరణలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించడం ద్వారా తిరుగుబాటుదారుల లక్ష్యాలకు అనుగుణమైన చిత్రణకే దోహదం చేస్తోంది. మరీ ముఖ్యంగా, 'ఆపరేషన్ కగార్' పై వ్యతిరేకత ఈ వ్యవస్థలో తరచూ కనిపించే అంశం. బ్రిటన్‌లోని విద్యార్థి సంఘాల నుంచి ఫిలిప్పీన్స్, ఆస్ట్రియాలోని కార్యకర్తల బృందాల వరకు అనేక సంస్థలు ఈ కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. ఇది అంతర్గత భద్రతపై భారత ప్రభుత్వ నిర్ణయాలను అంతర్జాతీయీకరించి రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నాలను సూచిస్తుంది. భౌగోళికంగా కూడా ఈ కథనాల వ్యాప్తి విస్తృతంగా ఉన్నది. ఫ్రాన్స్, జర్మనీ నుంచి టర్కీ, బ్రిటన్, అమెరికా దాకా ఈ విధమైన ప్రచార, మద్దతు నెట్‌వర్క్‌లు విస్తరించి ఉన్నాయి. సామ్రాజ్యవాద వ్యతిరేకత, మావోయిస్టు సంఘీభావం పేరిట కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ టర్కీ (మార్క్సిస్ట్-- లెనినిస్ట్) రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మొదలైన విదేశీ రాజకీయ పార్టీలు భారత్ వ్యతిరేక కథనాలకు మద్దతునిస్తున్నాయి. భారత్‌లో మావోయిస్టు సాయుధ పోరాట కార్యకలాపాలకు వాటిల్లిన తీరని నష్టానికి పరిహారంగా ఆ తీవ్రవాద ఉద్యమానికి అంతర్జాతీయంగా సైద్ధాంతిక న్యాయబద్ధత కల్పించడమే ఆ కథనాల వ్యూహాత్మక లక్ష్యం. అభివృద్ధి కార్యకలాపాలను 'కార్పొరేట్ దోపిడీ'గాను, అంతర్గత భద్రతా చర్యలను 'రాజ్యహింస'గాను అవి చిత్రిస్తున్నాయి. దేశీయ వామపక్ష సంఘాలు, విదేశాలలోని భారతీయులతో ముడిపడివున్న నెట్‌వర్క్‌లు వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా పునః క్రియాశీలం చేయడమే వాటి సంకల్పం. ఈ వాస్తవాల దృష్ట్యా ఆ కథనాలకు భారత్ ప్రతిస్పందన సంప్రదాయ భద్రతా చట్రాలను దాటి విస్తరించాలి. ఇప్పటికీ లొంగిపోని తీవ్రవాదుల కదలికలపై నిరంతర నిఘా నిర్వహిస్తూ అంతర్జాతీయంగా వ్యాప్తిలో ఉన్న తప్పుడు కథనాలకు వ్యతిరేకంగా సమాచార సమరాన్ని ముమ్మరం చేయాలి. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యకలాపాలు సాధిస్తున్న సత్ఫలితాలను అంతర్జాతీయ చర్చా వేదికలపై నివేదించాలి. ప్రజాక్షేత్ర స్థాయిలో మావోయిస్టు హింసాత్మక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం ఒక గణనీయమైన విజయం, సందేహం లేదు. అయితే మావోయిస్టుల పోరు వనాల నుంచి వేదికలకు-- సాయుధ పోరాటం నుంచి సమాచార సమరానికి మారింది. ఈ వాస్తవాన్ని గుర్తించి నక్సల్ ముక్త్ భారత్ పూర్వస్థితికి తిరోగమించకుండా సుస్థిరంగా ఉండేందుకు ప్రభుత్వమూ, ప్రజలూ దృఢ సంకల్పం వహించాలి.

# చినుకు పడితే చిత్తడే తిమ్మాపురం సబ్‌స్టేషన్ కార్యాలయం









**ప్రారంభానికి నోచుకోని తిమ్మాపురం నూతన సబ్ స్టేషన్ కార్యాలయం**

**కంబదూరు జూన్7:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని కదిరిదేవరపల్లి గేటు వద్ద ఉన్న తిమ్మాపురం సబ్‌స్టేషన్ కార్యాలయం దయనీయ స్థితిలో ఉండటంతో విద్యుత్ శాఖ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కార్యాలయ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పుపై ఉన్న తీన్ రేకులు పలు చోట్ల రంధ్రాలు పడటంతో వర్షం కురిసిన ప్రతిసారి కార్యాలయం లోపలికి నీరు చేరుతోంది. దీంతో సిబ్బంది విధులు నిర్వహించడమే కాకుండా కార్యాలయంలో కూర్చోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వర్షం కురిసినప్పుడు నిద్రలేక జాగారం చేస్తూ విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సంబంధిత సేవల నిర్వహణకు కార్యాలయం కీలకంగా ఉన్నప్పటికీ, భవనం సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో నూతన సబ్‌స్టేషన్ కార్యాలయ భవనం నిర్మాణం పూర్తయినా ఇప్పటి వరకు ప్రారంభించకపోవడం పట్ల స్థానికులు, సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించి సిబ్బంది సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతు న్నారు.. ప్రస్తుతం బెలుగుప్ప ఏఈ కంబదూరు మండలానికి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నాడు అయితే ఇదే విషయమై వివరణ ప్యానల్ బోర్డు బిగించి వేర్లు కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని పాత కార్యాలయం అలా లేదు వర్షం వస్తే తడవదు ఒకవేళ ఈ భవనం ప్రారంభించిన వారికి ఉపయోగ లేదని కంట్రోల్ రూమ్ కు దగ్గర్లో పాత కార్యాలయం ఉంటుంది కనుక ఏమైనా సమస్యలు వస్తే తొందరగా వెళ్లే దానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు దీనివల్ల ఏమాత్రం ఉపయోగం లేదన్నారు ఒకవేళ మరమ్మత్తులు చేయిస్తామని సమాధానం ఇవ్వడం జరిగింది.

# జల్సాలకు అలవాటుపడి అడ్డదారుల్లో సంపాదన



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, గౌరవప్రదమైన వృత్తి, మంచి జీతం, చక్కని కుటుంబం, సొంతిల్లు కట్టుకొని హాయిగా జీవితం సాగుతుండగా అత్యాశ అతన్ని అడ్డదారులు తొక్కించింది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం అక్రమమార్గాలు ఎంచుకున్నాడు. పోలీసులకు చిక్కి జైలుకెళ్లడంతో ప్రభుత్వ ఉద్యోగం చిక్కుల్లో పడింది. అయినా అతని బుద్ధి మారలేదు. మళ్లీ మళ్లీ అవే తప్పుడు పనులు చేస్తూ మళ్లీ పట్టుబడ్డాడు. చట్టానికి రక్షణగా నిలిచే పోలీసు ఉద్యోగం చేస్తున్నవారు పదిమందికి ఆదర్శంగా నిలవాలి. తప్పుడు పనులు చేసే వారి తాటతీసే ఖాకీలు ఎలాంటి తప్పులు చేయరు. ఇక గౌరవప్రదమైన సాయుధ బలగాల్లో పనిచేసే వారు మరింత క్రమశిక్షణతో ఉంటారు. కానీ జల్సాలకు అలవాటుపడి అప్పులు చేసిన ఓ సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ సులభంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమమార్గం ఎంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు అడ్డదారులు తొక్కాడు. విలాసవంతమైన జీవితం కోసం మత్తుపదార్థాలు రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు.

**అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కి**

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంకు చెందిన శివకృష్ణ 2009లో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. శిక్షణానంతరం కేరళలో ఉద్యోగంలో చేరాడు. అనంతరం డిప్యూటేషన్ ఎన్డీఆర్ఎఫ్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేండ్రం జిల్లాలోని ఒట్టూర్‌లో సొంత ఇల్లు కట్టుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే జల్సాలతోపాటు సొంతిల్లు నిర్మాణం కోసం ఇష్టానుసారం అప్పులు చేశాడు. దాదాపు 40 లక్షలు బాకీలు పేరుకుపోవడంతో అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు, స్మగ్లింగ్ పై శివకృష్ణకు బాగా అవగాహన ఉండటంతో గంజాయి స్మగ్లింగ్ చేసి అక్రమంగా సంపాదించాలనుకున్నాడు. అందుకు తన కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పావుగా వాడుకున్నాడు. సీలేరులో కిలో గంజాయి వెయ్యి, 1500 రూపాయలకు కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన పెడ్లర్లకు కిలో 15 వేలు చొప్పున విక్రయిస్తుంటాడు. ఇలాగే గంజాయి రవాణా చేస్తూ గతేడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులకు చిక్కి అరెస్టయ్యాడు. ఖమ్మం జైలులో శిక్ష కూడా అనుభవించడంతో అధికారులు ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు.

**జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలే**

జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత అయినా బుద్ధిగా ఉండకుండా ఇక ఏకంగా గంజాయి రవాణానే వృత్తిగా మార్చుకున్నాడు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గంజాయికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉండటంతో నిత్యం సరకు చేరవేస్తున్నాడు. గంజాయి అక్రమ రవాణాతో నెలకు సుమారు 10 లక్షల వరకు సంపాదిస్తున్నాడు. పగటివేళ తనిఖీలు ఉంటాయనే ఉద్దేశంతో రాత్రిళ్లు సొంతకారులో సరుకుతో బయల్దేరతాడు. టోల్ గేట్ల నుంచి ప్రయాణిస్తే అనుమానిస్తారనే ఉద్దేశంతో గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తుంటాడు.

**పక్కా సమాచారంతో మాటువేసి పట్టుకుని**

పోలీస్ చెకోపోస్టుల వద్ద కారు ఆపితే తన కానిస్టేబుల్ ఐడీకార్డు చూపించి తప్పించుకునేవాడు. ఇటీవల అంబర్‌పేటలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు అక్కడ లభించిన సమాచారంతో రెండు నెలలు మాటువేసి ఎస్.ఆర్.నగర్‌లో గంజాయి డెలివరీకి వచ్చిన శివకృష్ణను పట్టుకున్నారు. నిందితుడి దగ్గర నుంచి 80 లక్షల విలువైన 158 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బంగారం లాంటి సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం కాదనుకుని సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో అడ్డదారులు తొక్కి ఇప్పుడు శివకృష్ణ జైలుపాలయ్యాడు. తప్పు చేసిన వాడు ఎప్పటికీ తప్పించుకోలేడని చెప్పడానికి ఈ కేసు మంచి ఉదాహరణ.

# సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రికార్డు

## 10 వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు విజయవంతం

కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. 10వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలను విజయవంతంగా చేశామని వెల్లడించింది. అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోబోటిక్ డిజిట్ మైక్రోస్కోప్?ను కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్సలు చేయడం సులభతరమవుతుం దన్నారు. రోగులు కూడా త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. టెక్నాలజీలో వేగం రోగులకు సౌకర్యంగా మారుతుందన్నారు. రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా మెదడులోని, వెన్నుముకల్లోని సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చన్నారు.

**బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం**

ఈ కాలంలో ప్రధానంగా యువత స్మార్ట్ లైఫ్‌కి అలవాటు పడ్డారని కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా.భాస్కర్ రావు అన్నారు. దీంతో శారీరక శ్రమ కరవైందని చెప్పారు. గంటల తరబడి ఫోన్లు, టీవీలు, ల్యాప్?టాప్?లు వాడుతున్నారని తెలిపారు. సమయపాలన లేకుండా పనులు చేయడం, హియర్ ఫోన్లు పెట్టుకొని పెద్ద శబ్దాలతో పాటలు వినడం లాంటివి చేస్తున్నారన్నారు. ఇవీ బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక బ్రెయిన్ కోసం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో గామా నైఫ్ రేడియో సర్జరీ వంటి ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉందని వెల్లడించారు. ప్రారంభ దశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని చెప్పారు. ఇప్పటి వరకు పదివేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్లకు విజయవంతంగా చికిత్స అందించామని వెల్లడించారు.

**తలనొప్పిపై చిన్న చూపు వద్దు**

మారుతున్న జీవనశైలిలో భాగంగా అనేక రకమైన వ్యాధులు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. మానస్ పాణిగ్రాహి పేర్కొన్నారు. మనకు తరచుగా తలనొప్పి వస్తుంటే సాధారణమేగా అని మనం వదిలేస్తామని అన్నారు. కానీ అదే బ్రెయిన్ ట్యూమర్?గా మారి మెదడులో కణితిలు ఏర్పడి, ప్రాణాపాయ స్థితిలో తీసుకువెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంతో పోలిస్తే వయసుతో సంబంధం లేకుండా ఈ ట్యూమర్లు ఇప్పుడు వస్తున్నాయని వెల్లడించారు. వేకువ జామున, ఉదయం లేవగానే తీవ్రమైన తలనొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. తమ పదివేలకు పైగా శస్త్రచికిత్సల్లో దాదాపు 10 శాతానికి పైగా పిల్లలలో చేశామన్నారు.

**సమర్థవంతంగా తీర్చగలదు**

ఈ రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా న్యూరోసర్జరీలో మెదడు, వెన్నుపాము, నరాల నిర్మాణాలు అత్యంత సూక్ష్మంగా, సున్నితంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. శస్త్రచికిత్స సమయంలో అత్యంత స్పష్టమైన దృశ్యం, కచ్చితత్వం అవసరమన్నారు. 'రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్' ఈ అవసరాన్ని సమర్థవంతంగా తీర్చగలదని వివరించారు. మెదడు కణితులను తొలగించే సమయంలో సాధారణ మెదడు కణజాలం, కణితి మధ్య తేడాను స్పష్టంగా గుర్తించడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తగ్గిస్తూ ట్యూమర్‌ను పూర్తిగా తొలగించే అవకాశాన్ని పెంచుతుందన్నారు. డిస్క్ సమస్యలు, స్పైనల్ ట్యూమర్లు, నరాల ఒత్తిడికి సంబంధించిన శస్త్రచికిత్సల్లో నరాల రక్షణకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మెదడులో ఏర్పడే కణితులను గుర్తించడం ఆలస్యం కావడం వల్ల చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. సాధారణ హెల్త్ చెకప్?లు, ఇన్సురెన్స్?లలో గుండె సంబంధిత పరీక్షలు ఉన్నాయన్నారు. కానీ, బ్రెయిన్?కి సంబంధించిన స్కాన్లు చేయడం లేదని స్పష్టం చేశారు. బ్రెయిన్ స్కాన్లు కూడా ఆ చెకప్?లో చేర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. మనం ఎంత ముందుగా వాటిని గుర్తిస్తే త్వరగా చికిత్స చేసి ప్రాణాలు కాపాడగలుగుతామని వెల్లడించారు. చాలామంది బ్రెయిన్ ట్యూమర్ అనేది వృద్ధులకు మాత్రమే వస్తుందని భావిస్తారని న్యూరోసర్జన్ శ్వేత అన్నారు. కానీ ఇది ఏ వయసులోనైనా రావచ్చని స్పష్టం చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. పిల్లల్లో కనిపించే సాధారణ క్యాన్సర్లలో బ్రెయిన్ ట్యూమర్లు కూడా ఒకటని పేర్కొన్నారు. యువతలో, మధ్యవయస్కుల్లోనూ ఈ వ్యాధి నమోదవుతోందని చెప్పారు. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు ట్యూమర్ ఉన్న ప్రాంతం, పరిమాణాన్ని బట్టి మారుతుంటాయన్నారు.

# నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను..

-మొదటిపేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

కోహెడలో అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ సహా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాల సముదాయాల నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేసిన క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ.. 'కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి తమాషాలు చేస్తున్నారు. చేతకాకపోతే దిగిపో అంటున్నరు. నేను అల్లాటప్పాగా రాలేదు. కష్టపడి, తొక్కుకుంటూ వచ్చా. కార్యకర్తలు కష్టపడితే వచ్చా. అవసరమైతే ఫాంహౌస్‌లో కేడీతోనైనా..ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడతా. ఎవరి మెడలైనా వంచుతా. 12 ఏళ్లు అయింది. ముందు మోదీని గద్దె దిగమనండి. రాహుల్‌గాంధీతో ధాన్యం కొనుగోలు చేయిస్తా. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టు చేయిస్తా, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్డుకు నిధులు తెస్తా. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేస్తా. మాటలతోపాటు చేతలు కూడా వచ్చు.

ఈ నెల 15తో 75 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ పూర్తవుతుంది. ఆ తర్వాత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతా. మక్కలు ఎలా కొనుగోలు చేయరో తేలుస్తా. పొలిమేర్లు కూడా దాటలేరు. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉందని, భయపెడితే.. భయపడే వాడిని కాదు. గుండు, అరగుండు మాట్లాడే మాటలన్నీ చూస్తున్నా. కేంద్రంతో సత్సంబంధాలు పెట్టుకొని, మన అవసరాలు వారికి వివరించి అవసరమైన నిధులు తెస్తా' అని పేర్కొన్నారు.

**కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో డ్రగ్స్ పెరుగుతున్నాయి**

కార్పొరేట్ స్కూల్స్‌లో, ఇంజినీరింగ్ కాలేజీల్లో డ్రగ్స్ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలర్ట్‌గా ఉండి యువతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో డ్రగ్స్ కల్చర్ భారీగా పెరిగిందని పేర్కొన్నారు. తాను బస్తీలో పర్యటించడానికి వెళ్తే మహిళలు డ్రగ్స్ గురించి తనకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. యువత మత్తుకు బానిసలు, నిర్వీర్యం అవుతున్నారని అన్నారు. నివురుగప్పిన నిప్పుల, చాప కింద నీరులా డ్రగ్స్ పెరిగిపోతున్నాయని.. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. యువశక్తి నిర్వీర్యమైతే దేశానికి ప్రమాదకారమని అన్నారు. డ్రగ్స్ ద్వారా యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యోగా చేయడం ద్వారా డ్రగ్స్ నుంచి బయట పడేయొచ్చని చెప్పారు.

**సమాజాన్ని చైతన్యం చేయాలి..**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని.. సమాజాన్ని చైతన్యం చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. 20వ తేదీన ఎల్బీస్టేడియంలో యోగా డే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. 21వ తేదీన ఆయా పాఠశాలల వద్ద విద్యార్థులతో కలసి యోగా చేయాలని పిలుపునిచ్చారు. 24వ తేదీన అవర్స్ యోగా డే కౌంట్‌డౌన్‌గా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో యోగా గురించి ప్రతిపాదన చేశారని ప్రస్తావించారు. 170 దేశాలు ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేశాయని వెల్లడించారు. 225 దేశాలు యోగాడేను అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.

**యోగా ద్వారా ఆరోగ్యం..**

ఆయా కార్పొరేట్ కంపెనీలు యోగా కోసం ఉద్యోగులు పని చేసే ప్రాంతాల్లోనే స్థలం కేటాయిస్తున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. రోగం వచ్చిన తర్వాత లక్షలు ఖర్చు చేస్తామని.. కానీ యోగా ద్వారా ఖర్చు లేకుండా ఆరోగ్యం వస్తుందని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు యోగా చేస్తే తెలివి తేటలు పెరుగుతాయని.. టీచర్లకు కూడా వారిలోని టాలెంట్ పెరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా యోగా డే కార్యక్రమాలు నిర్వహించాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా..

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని హరీశ్‌రావు ఆగ్రహించారు. హిట్లర్‌ను తరిమినట్లే.. ప్రజలు రేవంత్‌రెడ్డిని కూడా తరుముతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు, భూమికి గౌరవం లేదని చెప్పుకొచ్చారు. రైతులు ఓటేయకపోతే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్

## తెలంగాణలో వేసవి సెలవుల పొడిగింపు

**జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభం**

**జూన్ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు**

తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. వేసవి సెలవులను పొడిగించింది. జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. జూన్ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు చేశారు. జూన్ 13 రెండో శనివారం సెలవుకు బదులు జులై 11న తరగతులు నిర్వహించనున్నారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. పాఠశాలల పున:ప్రారంభ తేదీలకు సంబంధించి పలు వర్గాల నుంచి ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్కూల్ రీఓపెనింగ్ తేదీల్లో మార్పు విషయాన్ని అన్ని జిల్లాల డీఈవోలు, ప్రధానోపాధ్యాయులు గమనించాలని సూచించారు.


**ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు అల్పాహారం**

సర్కారు బడులు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు చాలా మంది ఉదయం బ్రేక్?ఫాస్ట్ తినకుండానే చదువులకు వస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించింది. కొద్దిరోజుల క్రితం జరిగిన కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా ప్రభుత్వ పాఠశాలల సమాచారం, విద్యార్థుల, కళాశాలలు విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలను చూసి గ్రామ, పట్టణ సర్కారీ బడుల్లో ఈ ఏడాది తమ పిల్లల్ని చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తుండగా ఈ మేరకు విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

**సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి**

ప్రీ ప్రైమరీ విద్యలో చేరిన వారి నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థుల వరకు ఉదయం బ్రేక్?ఫాస్ట్?తో పాటు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఒకేచోట అల్పాహారం తయారు చేయించి అన్ని పాఠశాలలకు పంపేందుకు వీలుగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ఏపీలో హరే రామ సంస్థ పలు పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండి పంపుతున్నారు. ఈ విధానాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఇంటర్ ?మీడియట్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి (2026-27) 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. క్యూర్ (క్యూర్-కోర్ అర్బన్ ఎకానమీ) పరిధిలో 529 చోట్ల యూకేజీ విద్యను అమలు చేయనున్నారు. అత్యధికంగా హైదరాబాద్ నగరంలో 275, మేడ్చల్-మల్కాజిగిరిలో 145 చోట్ల కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో శిశు విద్య పాఠశాలల సంఖ్య 4,131కు చేరుకోనుంది. గత విద్యా సంవత్సరంలో 1000 బడుల్లో యూకేజీ తరగతులను ప్రారంభించారు.

# రాత్రి పూట ఆకలవుతుందని స్నాక్స్ తినకండి.. వీటిని తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది..



అర్ధరాత్రి ఆకలి వేయగానే చాలామంది వెంటనే ఇన్‌స్టంట్ నూడుల్స్ వైపు మొగ్గు చూపుతారు. కేవలం కొన్ని నిమిషాల్లో తయారయ్యే ఈ ఆహారం తాత్కాలికంగా ఆకలిని తీర్చినా, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో తరచూ ఇన్‌స్టంట్ నూడుల్స్ తినడం గుండె ఆరోగ్యం, రక్తపోటు, నిద్ర, జీవక్రియలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. ఇన్‌స్టంట్ నూడుల్స్‌లో ప్రధానంగా అధిక మొత్తంలో సోడియం (ఉప్పు) ఉంటుంది. ఒక ప్యాకెట్ నూడుల్స్‌లో సుమారు 800 నుంచి 1,200 మిల్లీగ్రాముల వరకు సోడియం ఉండే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను) సూచనల ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 2వేల మిల్లీగ్రాముల కంటే తక్కువ సోడియం మాత్రమే తీసుకోవాలి. అంటే ఒక్క బౌల్ నూడుల్స్‌తోనే రోజువారీ పరిమితికి సగానికి పైగా చేరుకునే అవకాశం ఉంటుంది. సోడియం అధికంగా తీసుకున్నప్పుడు శరీరంలో నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి గుండె మరింత కష్టపడాల్సి వస్తుంది. ఫలితంగా రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇప్పటికే అధిక రక్తపోటు లేదా గుండె జబ్బుల కుటుంబ చరిత్ర ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. నిపుణుల ప్రకారం సమస్య కేవలం నూడుల్స్ తినడంలోనే కాదు, వాటిని రాత్రి ఆలస్యంగా తినడంలో కూడా ఉంటుంది. సాధారణంగా రాత్రి సమయంలో శరీరంలోని రక్తపోటు సహజంగా కొంత తగ్గుతుంది. దీనివల్ల గుండె, రక్తనాళాలకు విశ్రాంతి లభిస్తుంది. అయితే అధిక సోడియం కలిగిన ఆహారాన్ని రాత్రి వేళల్లో తీసుకుంటే ఈ సహజ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. అదే సమయంలో మూత్రపిండాలు (కిడ్నీలు) రాత్రి వేళల్లో కొంత నెమ్మదిగా పనిచేస్తాయి. ఫలితంగా శరీరంలోకి చేరిన అదనపు సోడియాన్ని బయటకు పంపేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో రక్తపోటుపై ప్రభావం ఎక్కువసేపు కొనసాగుతుంది. రాత్రి సమయంలో ఇన్సులిన్ సున్నితత్వం కూడా తక్కువగా ఉంటుంది. అలాంటి సమయంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే నూడుల్స్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇది జీవక్రియల సమతుల్యతను దెబ్బతీస్తుంది. నిద్రపై కూడా ఈ అలవాటు ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. రాత్రి ఆలస్యంగా భారీ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి అసౌకర్యంగా అనిపించడమే కాకుండా నిద్రకు అవసరమైన హార్మోన్ల పనితీరుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో నిద్ర నాణ్యత తగ్గుతుంది. రాత్రిపూట తరచూ అధిక సోడియం ఉన్న ఆహారాలు తీసుకునే వారిలో ఉదయం లేవగానే తలనొప్పి, అలసట, రక్తపోటు స్వల్పంగా పెరగడం వంటి సమస్యలు కనిపించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కనుక అర్ధరాత్రి ఆకలి వేస్తే ఇన్‌స్టంట్ నూడుల్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం మంచిది. చిన్న గిన్నె పప్పు, వేయించిన మఖానా (ఫాక్స్ నట్స్), అరటిపండు, ఉప్పు లేని డ్రైఫ్రూట్స్, పసుపు కలిపిన గోరువెచ్చని పాలు లేదా కమోమిల్ టీ, కొద్దిగా పీనట్ బటర్ రాసిన గోధుమ రొట్టె వంటి ఆహారాలు ఆరోగ్యకరమైన ఎంపికలుగా ఉంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం నూడుల్స్‌ను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే వాటిని ప్రతిరోజూ ముఖ్యంగా రాత్రి 10 గంటల తర్వాత తినే అలవాటుగా మార్చుకోవద్దు. ఒకవేళ తినాల్సి వచ్చినా పరిమిత మోతాదులో, తక్కువ ఉప్పు కలిగిన ఎంపికలను ఎంచుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# ఫ్రిజ్‌లో చీజ్ ను నిల్వ ఉంచుతున్నారా.. అయితే ఈ ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిందే..



పాలతో తయారు చేసే పదార్థాల్లో చీజ్ ఒకటి. చీజ్ తో రకరకాల పదార్థాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. చీజ్ తో చేసే పదార్థాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేయడం చాలా మందికి ఉన్న అలవాటు. దాన్ని ఎలా నిల్వ చేస్తున్నామన్న విషయం చీజ్ నాణ్యత, తాజాదనం, ఆరోగ్య భద్రతపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చీజ్‌ను ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయడం సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ, అది సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. చీజ్‌ను ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచినప్పుడు లోపల తేమ ఉండే అవకాశం ఉంటుంది. ఈ తేమ కారణంగా అవాంఛిత ఫంగస్ (మోల్డ్) వేగంగా పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. అంతేకాకుండా కొన్ని రకాల బ్యాక్టీరియా కూడా ఇలాంటి తడి వాతావరణంలో సులభంగా పెరిగే ప్రమాదం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. మరో ముఖ్యమైన అంశం ప్లాస్టిక్‌లో ఉండే రసాయనాలు. చీజ్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని కొన్ని పదార్థాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని ఆహార భద్రత నిపుణులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**ఇలా చేయాలి..**

చీజ్‌ను సురక్షితంగా నిల్వ చేయాలంటే కాగితం ఆధారిత ర్యాపింగ్‌ను ఉపయోగించడం మంచిది. పార్చ్‌మెంట్ పేపర్ లేదా వెక్స్ పేపర్‌లో చీజ్‌ను చుట్టి, ఆ తర్వాత మూత ఉన్న డబ్బాలో ఉంచితే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. ఈ విధానం వల్ల చీజ్‌కు అవసరమైనంత గాలి ప్రసరణ లభించడంతోపాటు అదనపు తేమ పేరుకుపోకుండా ఉంటుంది. కాగితం చీజ్‌ను శ్వాసించడానికి అవకాశం కల్పిస్తుంది. దీంతో దాని సహజ రుచి, ఆకృతి, తాజాదనం ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. అదే సమయంలో ఫంగస్ పెరుగుదల ప్రమాదం కూడా తగ్గుతుంది. అందువల్ల ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేసే సమయంలో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించే బదులుగా పార్చ్‌మెంట్ లేదా వెక్స్ పేపర్‌ను ఎంచుకోవడం ఉత్తమం. ఈ చిన్న మార్పు చీజ్‌ను ఎక్కువకాలం తాజాగా ఉంచడమే కాకుండా ఆహార భద్రతను కూడా మెరుగుపరుస్తుంది.

# రోజూ కంప్యూటర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారా.. ఈ సులభమైన వ్యాయామాలు చేయండి..



నేటి ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం సాధారణంగా మారిపోయింది. అయితే గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మెడ నొప్పి, భుజాల బిగుతు, వెన్నునొప్పి, నడుము సమస్యలు వంటి అనేక శారీరక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లను నిరంతరం ఉపయోగించే వారిలో ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన వ్యాయామాలను చేర్చుకోవడం ద్వారా ఈ అసౌకర్యాలను తగ్గించుకోవచ్చని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు.

**థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్..**

కంప్యూటర్ లేదా మొబైల్ స్క్రీన్ వైపు ఎక్కువసేపు తల వంచి చూడటం వల్ల మెడ, భుజాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా కండరాలు బిగుసుకుపోయి నొప్పి, అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రభావాలను తగ్గించేందుకు శరీర కదలికలను పెంచే కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు ఉపయోగపడతాయి. అలాంటి వ్యాయామాల్లో మొదటిది థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్. ఈ వ్యాయామం కోసం నాలుగు కాళ్లపై నిలబడి ఒక చేతిని నేలపై ఉంచి, మరో చేతిని శరీరానికి ఆనించి ఉంచాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని పైవైపు తిప్పుతూ చేతిని పైకి ఎత్తి, తిరిగి మొదటి స్థితికి రావాలి. ఈ కదలిక వెన్నెముక మధ్య భాగం కదలికలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా ఛాతి భాగాన్ని తెరచి బిగుతును తగ్గిస్తుంది.

**థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్..**

థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్ కూడా కార్యాలయ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమైన వ్యాయామంగా ఉంటుంది. టేబుల్‌టాప్ స్థితిలో ఉండి ఒక చేతిని ఎదురుగా ఉన్న చేతి కిందుగా నేలపైకి జార్చాలి. ఆ తర్వాత అదే చేతిని పైవైపు ఎత్తుతూ ఛాతిని తెరవాలి. ఈ వ్యాయామం మెడ, భుజాలు, పైభాగం వెన్నులో పేరుకుపోయిన ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. మరో ప్రభావవంతమైన వ్యాయామం ఓపెన్ బుక్ స్ట్రెచ్. పక్కకు పడుకుని పై కాలి మోకాలి కింద దిండు లేదా కుషన్ ఉంచాలి. శరీర కింది భాగాన్ని కదపకుండా పై భాగాన్ని నెమ్మదిగా వెనక్కి తిప్పుతూ పై చేతిని ఎదురువైపు చాపాలి. పుస్తకం తెరిచినట్లుగా కనిపించే ఈ కదలిక ఛాతి కండరాలను సాగదీసి మెడ, భుజాలు, పై వెన్ను భాగంలోని బిగుతును తగ్గించడంలో సహాయపడుతుంది.

**వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్..**

వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్ అనే వ్యాయామం భంగిమను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొట్టపై పడుకుని చేతులను ముందుగా ఆకారంలో చాపి, తర్వాత ౧, ఔ ఆకారాల్లో కదిలిస్తూ మళ్లీ మొదటి స్థితికి తీసుకురావాలి. ఈ వ్యాయామం పై వెన్ను, భుజాలు, భంగిమను నిలబెట్టే కండరాలను బలపరుస్తుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే వారిలో వంగిన భుజాలను సరిచేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం వల్ల కండరాల బిగుతు తగ్గి శరీర కదలికలు మెరుగుపడతాయి. అలాగే ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. పని మధ్యలో చిన్న విరామాలు తీసుకుంటూ ఈ తరహా స్ట్రెచింగ్ వ్యాయామాలను అలవాటు చేసుకోవడం ద్వారా మెడ, భుజాలు, వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



# త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యిండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యిండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

# 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ వీదీదీ' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,